




# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704



శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.


కర్నూలు సంపుటి : 03, సంచిక : 278 ఛీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ/ గురువారం - 18 - జూన్ - 2026
Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad




## విතంతువులకు గుడ్ న్యూస్ చెప్పిన ఏపీ ప్రభుత్వం

### కొత్తగా 2.20 లక్షల మంది వితంతువులకు పింఛన్లు

- ప్రతి నెలా రూ. 4 వేల పింఛన్
- మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నామన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- అర్హులైన మహిళలకు రాబోయే ఒకటి రెండు నెలల్లో ప్రతి నెలా రూ. 4 వేల చొప్పున పింఛను అందించేలా మార్గదర్శకాలు సిద్ధం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వితంతు మహిళలకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో త్వరలోనే కొత్తగా 2.20 లక్షల మందికి

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

### తెలంగాణ ప్రజలు చూపిస్తున్న ప్రేమను జీవితాంతం గుర్తుంచుకుంటా

- ★ అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్
- ★ హనుమకొండ పర్యటనకు సహకరించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- ★ తెలంగాణ పోలీసు శాఖకు, అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన పవన్
- ★ నిరంజన్ ధైర్యం, ఆత్మవిశ్వాసం స్ఫూర్తిదాయకమని ప్రశంసలు



హైదరాబాద్: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమానిని పరామర్శించేందుకు ఆయన ఈరోజు వరంగల్ జిల్లా హనుమకొండకు వెళ్లారు. పర్యటన ముగిసిన అనంతరం, తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మిగతా 2 లో

## వనరుల కొరత లేదు.. నమ్మకం లోపమే అసలు సమస్య

### జీ7లో ప్రధాని మోదీ

- ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో ప్రధాని మోదీ కీలక ప్రసంగం
- ప్రపంచం వనరుల కొరతతో కాకుండా నమ్మకం లోపంతో బాధపడుతోంది
- పరస్పర నమ్మకమే నేటి అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి అని వ్యాఖ్య
- దాత-గ్రహీత సంబంధాల స్థానంలో సమాన భాగస్వామ్యం ఉండాలని పిలుపు



ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా వనరులకు కొరత లేదని, కేవలం పరస్పర నమ్మకం లోపించడం వల్లే ప్రధాన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో భాగంగా మంగళవారం నిర్వహించిన 'ఔట్‌రీచ్ సెషన్'లో ఆయన ప్రసంగించారు. మిగతా 2 లో


## దేశవ్యాప్తంగా 'ఎల్ నినో' ముప్పు..




ఢిల్లీ: రైతులకు, వ్యవసాయ రంగానికి ఆందోళన కలిగించే ఒక కీలక అప్‌డేట్ వాతావరణ శాఖ నుండి వచ్చింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దేశంలోని దాదాపు 12 రాష్ట్రాలపై 'ఎల్ నినో' తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముందస్తుగా

## పర్యాటకాభివృద్ధికి అనుగుణంగా బుల్లెట్ రైళ్లు

### అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు



### వరంగల్ ఎయిర్‌పోర్టు డిజైన్‌లపై చర్చ

హైదరాబాద్: రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి దోహదపడేలా ప్రతిపాదిత బుల్లెట్(హైస్పీడ్)రైలు ప్రాజెక్టులు రావాలని.. ఈ మేరకు నేషనల్ హైస్పీడ్ రైలు కార్పొరేషన్ లిమిటెడ్‌తో మిగతా 2 లో




## పేదల ఇళ్లు కూలుస్తూ సీఎం రేవంత్ పైశాచిక ఆనందం

### రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూకబ్జాలకు పాల్పడుతున్నారు

- హిట్లర్ తనకు స్ఫూర్తి అంటూ ముఖ్యమంత్రి చెప్పుకోవడం ఆయన నిజస్వరూపం
- ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజా బాగోగులు విస్మరించి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్ ..
- పార్టీ కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలన్నారు.

కూసుమంచి: రాష్ట్రంలో పేదలకు ఇళ్లు నిర్మించకుండా, వారి ఇళ్లను కూలగొడుతూ సీఎం రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం మిగతా 2 లో

## మంగళగిరి-తాడేపల్లికి మహర్దశ..

### రూ.1,167 కోట్ల ప్రాజెక్టుకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- మంగళగిరి-తాడేపల్లిలో భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- మంత్రులు లోకేశ్, పెమ్మసాని చేతుల మీదుగా పనులకు శ్రీకారం
- రూ.1,167 కోట్ల భారీ వ్యయంతో రెండు దశల్లో నిర్మాణం
- 531 కి.మీ.ల పైప్‌లైన్, 20 మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటు
- దశాబ్దాల నాటి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం



మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గ ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న తీవ్రమైన మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా, మిగతా 2 లో

## ఆమె గొంతు నొక్కలేరు అనితకు మద్దతుగా నారా లోకేశ్




- మేకప్ మంత్రి అంటూ అనితపై గుడివాడ అమర్‌నాథ్ అనుచిత వ్యాఖ్యలు

## ప్రభుత్వ బడుల్లో చదవడం నామోషీ అనే ఆలోచన పోవాలి: రేవంత్‌రెడ్డి




- రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుంది
- "రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు రూ.27 వేల కోట్లు విద్యాశాఖపైనే ప్రభుత్వం ఖర్చు చేస్తోంది

## కులవివక్ష నిర్మూలన లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్




- ★ విద్యతోనే జీవితాల్లో మార్పు.. ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూడొద్దు

హైదరాబాద్: తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో కాదని.. తరగతి గదుల్లోనే ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై పెట్టేది ఖర్చు కాదని, రాష్ట్ర భవిష్యత్తు కోసం పెట్టే పెట్టుబడని తెలిపారు. విద్య ఒక్కటే జీవితాలను సమూలంగా మార్చగలదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో ప్రధాని, ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, ప్రజాప్రతినిధులు కావచ్చని




## పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ..

### కాగితాలపై కాదు క్షేత్రస్థాయిలో చూపించాలన్న హరీశ్ రావు

- తెలంగాణ పరిధిలో ముంపు ప్రాంతాలను ఆదుకుంటామన్న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ
- పీపీఏ రక్షణ హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్న హరీశ్ రావు




## గుడివాడ అమర్‌నాథ్ క్షమాపణ చెప్పాలి

### వంగలపూడి అనిత

- అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడివాడ అమర్‌నాథ్
- మీ ఇళ్లలో కూడా మహిళలు ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్న అనిత
- మహిళలను కించపరిచే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

### అంతరిక్షంలోకి భారత సంతతి వ్యోమగామి..

# 240 రోజుల పాటు యాత్ర

ఢిల్లీ: భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి డాక్టర్ అనిల్ మీనన్ తన తొలి అంతరిక్ష యాత్రకు సిద్ధమయ్యారు. 2026 జూలై 14న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనమవనున్న ఆయన, అక్కడ సుమారు ఎనిమిది నెలల పాటు (240 రోజులు) గడపనున్నారు. ఈ మిషన్‌లో ఆయన ఫ్లైట్ ఇంజనీర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. కజకిస్థాన్‌లోని బైకనూర్ కాస్మోడ్రోమ్ నుంచి రష్యాకు చెందిన సోయుజ్ ఎంఎస్-29 వ్యోమనౌక ద్వారా అనిల్ మీనన్ తన ప్రయాణాన్ని ప్రారంభిస్తారు. ఆయనతో పాటు వ్యోమగాములు ప్యోటర్ డబ్రోవ్, అన్నా కికినా కూడా ఈ యాత్రలో పాలుపంచుకోనున్నారు. అంతరిక్ష కేంద్రంలో ఉన్న సమయంలో ఈ బృందం ఎక్స్‌పెడిషన్ 74, 75లలో భాగంగా వివిధ శాస్త్రీయ పరిశోధనలు, సాంకేతిక ప్రయోగాలు నిర్వహించనుంది. 2027 వసంతకాలంలో వీరు తిరిగి భూమికి చేరుకుంటారు. భారత, ఉక్రెయిన్ వలస దంపతుల కుమారుడైన అనిల్ మీనన్ మిన్నెసోటాలో జన్మించారు. ఆయన హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి న్యూరోబయాలజీలో, స్టాన్‌ఫోర్డ్ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ మరియు మెడిసిన్ విభాగాల్లో పట్టా పొందారు. 2021లో నాసా వ్యోమగామిగా ఎంపికవడానికి ముందు ఆయన నాసా ఫ్లైట్ సర్జన్‌గా, స్పేస్‌ఎక్స్ సంస్థలో తొలి ఫ్లైట్ సర్జన్‌గా సేవలందించారు. ఆయన భార్య అన్నా మీనన్ కూడా నాసా వ్యోమగామి కావడం విశేషం. ఈ యాత్ర అంతరిక్ష రంగంలో అంతర్జాతీయ సహకారానికి, నాసాలో భారత సంతతి నిపుణుల పెరుగుతున్న ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. తన యాత్రకు ముందు, జూన్ 22 నుంచి రష్యాలోని స్టార్ సిటీ నుంచి అనిల్ మీనన్ పరిమితంగా వర్చువల్ మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటారని నాసా అధికారికంగా ప్రకటించింది.

# గుడివాడ అమర్‌నాథ్ క్షమాపణ చెప్పాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హోంమంత్రి వంగలపూడి అనితను ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దావానలంలా మండుతున్నాయి. కూటమి ప్రభుత్వ నేతలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలు, తెలుగు మహిళా విభాగాలు అమర్‌నాథ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. అనిత సైతం దీనిపై స్పందిస్తూ... రాజకీయ ముసుగు వేసుకుని మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే వారిపై తాను కఠినంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఇలా మాట్లాడే ముందు తమ ఇళ్లలో కూడా మహిళలు ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుంటే మంచిదని హితవు పలికారు. గుడివాడ అమర్‌నాథ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఇష్యూపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అత్యంత ఘాటుగా స్పందించారు. ఇది కేవలం ఒక హోంమంత్రిని అన్న మాటలు కావని.. యావత్ మహిళా జాతిని, వారి ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ... ఒక దళిత మహిళ ఉన్నత పదవిలో ఉంటే ఓర్వలేక ఇలా కట్టు, బొట్టును టార్గెట్ చేస్తూ మాట్లాడటం.. వైసీపీ చేస్తున్న విషపూరిత, వికృత రాజకీయాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో వైసీపీ నేతలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

### ప్రభుత్వ బడుల్లో చదవడం నామోషీ

# అనే ఆలోచన పోవాలి: రేవంత్‌రెడ్డి

ఆరుట్ల: రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. "రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు రూ.27 వేల కోట్లు విద్యాశాఖపైనే ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ ఏర్పాటు చేశాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రుల్లో అపోహలు ఉన్నాయి. అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్ నిర్మాణం చేపట్టాం. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం. ప్రభుత్వ బడుల్లో చదవడం నామోషీ అనే ఆలోచన పోవాలి. ఇక్కడ చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి.. కుల వ్యవస్థను ప్రోత్సహించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ పాఠశాలలు పెట్టింది. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. అవి నెలరోజులకే చిరిగాయి. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోంది. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం" అని సీఎం అన్నారు.

### ఇన్‌స్టాగ్రామ్‌లో మనమే తోపులం..

# మోదీతో మెలోనీ సరదా వ్యాఖ్యలు

ఢిల్లీ: ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సు వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ మధ్య ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. దీంతో సోషల్ మీడియాలో వారిద్దరి పేర్లతో ముడిపడిన 'మెలోడి' ట్రెండ్ మరోసారి తెరపైకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో మనమే అత్యంత ఫేమస్ అంటూ మెలోనీ చేసిన సరదా వ్యాఖ్య ఇప్పుడు వైరల్‌గా మారింది. జీ7 సదస్సులో భాగంగా నేతలంతా సంప్రదాయంగా 'ఫ్యామిలీ ఫోటో' కోసం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మోదీని కలిసిన మెలోనీ.. "మిమ్మల్ని మళ్లీ కలవడం సంతోషంగా ఉంది" అని పలకరించారు. దీనికి ప్రధాని మోదీ తమ ఆన్‌లైన్ పాప్యులారిటీని ఉద్దేశిస్తూ సరదాగా బదులిచ్చారు. దీంతో మెలోనీ నవ్వుతూ.. "అవును, మనం ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా ఫేమస్" అని అన్నారు. ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతోంది. గతంలో రోమ్‌లో జరిగిన సమావేశంలో మోదీ.. మెలోనీకి 'మెలోడీ' చాక్లెట్ల ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చారు. ఆ వీడియోను "హలో ఫ్రం ది మెలోడి టీమ్" అనే క్యాప్షన్‌తో మెలోనీ షేర్ చేయడంతో, అది కొన్ని గంటల్లోనే వైరల్ అయింది. నెటిజన్లు ఇద్దరి పేర్లను కలిపి 'మెలోడి' అని పిలవడం మొదలుపెట్టారు. తాజా ఘటనతో ఈ ట్రెండ్‌కు మళ్లీ జీవం వచ్చినట్టయింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి, అంతర్జాతీయ భాగస్వామ్యాలు వంటి కీలక అంశాలపై చర్చించేందుకు ఫ్రాన్స్ +7 సదస్సును నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు ప్రధాని మోదీ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. అంతర్జాతీయ వేదికలపై ఇలాంటి స్నేహపూర్వక సంభాషణలు దౌత్య సంబంధాలకు మానవీయ కోణాన్ని జోడిస్తాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

### భారత్‌పై అమెరికా వ్యూహం మారుతోందా?

# కమాండ్ పేరు మార్పుతో చర్చ

ఢిల్లీ: అమెరికా రక్షణ వ్యవస్థకు చెందిన కీలక సైనిక కమాండ్ పేరును మార్చడం, అదే సమయంలో భారత్‌కు సంబంధించిన తప్పు మ్యాప్‌ను ప్రదర్శించడం చర్చనీయాంశంగా మారింది. 'ఇండో-పసిఫిక్ కమాండ్'గా కొనసాగుతున్న సంస్థను మళ్లీ 'పసిఫిక్ కమాండ్'గా మార్చుతున్నట్లు అమెరికా రక్షణ శాఖ ప్రకటించింది. అయితే ఆ కమాండ్ వెబ్‌సైట్‌లో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను (పీఓకే) పాకిస్థాన్‌లో భాగంగా చూపించడం వివాదానికి దారితీసింది. 2018లో అప్పటి అమెరికా రక్షణ మంత్రి జిమ్ మ్యాటిస్ ఈ కమాండ్‌కు 'ఇండో-పసిఫిక్ కమాండ్'గా పేరు మార్చారు. హిందూ మహాసముద్ర ప్రాంత ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో భారత్‌తో పాటు ఇండో-పసిఫిక్ వ్యూహానికి ప్రాధాన్యం ఇస్తున్నామనే సందేశాన్ని అప్పట్లో అమెరికా పంపింది. ఇప్పుడు ఆ పేరును తొలగించి మళ్లీ పాత పేరైన 'యూఎస్ పసిఫిక్ కమాండ్'ను తీసుకొచ్చింది. ఈ నిర్ణయం వెనుక ఎలాంటి వ్యూహాత్మక మార్పులు లేవని అమెరికా రక్షణ శాఖ స్పష్టం చేసింది. కమాండ్ చరిత్ర, వారసత్వాన్ని గౌరవించేందుకే ఈ పేరు మార్పు చేపట్టినట్లు వెల్లడించింది. పసిఫిక్ ప్రాంతంలో సేవలందించిన సైనికుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడమే లక్ష్యమని పేర్కొంది. అధికారుల ప్రకారం పేరు మాత్రమే మారుతోంది. కమాండ్ బాధ్యతలు, వ్యూహాత్మక లక్ష్యాలు, కార్యకలాపాల పరిధిలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. అమెరికా పశ్చిమ తీర ప్రాంతం నుంచి భారత్ పశ్చిమ సరిహద్దుల వరకు విస్తరించిన కార్యకలాపాల పరిధి యథాతథంగా కొనసాగుతుందని తెలిపారు. మిత్రదేశాలతో కలిసి స్వేచ్ఛాయుత, భద్రమైన సముద్ర ప్రాంతాల లక్ష్యానికి కట్టుబడి ఉంటామని చెప్పారు. 1947 జనవరి 1న అప్పటి అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రూమన్ హయాంలో ఈ కమాండ్ ఏర్పాటైంది. అమెరికా సైనిక వ్యవస్థలో అత్యంత పురాతన, అతిపెద్ద యూనిఫైడ్ కమాండ్లలో ఇది ఒకటి. కొరియా యుద్ధం, వియత్నాం యుద్ధం వంటి కీలక ఘట్టాల్లో ఈ కమాండ్ ప్రధాన పాత్ర పోషించింది. ప్రకృతి విపత్తులు, మానవతా సహాయ కార్యక్రమాల్లోనూ విస్తృతంగా పనిచేసింది. 2018లో 'ఇండో-పసిఫిక్' అనే పదాన్ని పేరులో చేర్చడాన్ని భారత్ సహా అనేక దేశాలు కీలక సంకేతంగా చూశాయి. హిందూ మహాసముద్రం, పసిఫిక్ ప్రాంత భద్రతా అంశాలు పరస్పరం ముడిపడి ఉన్నాయనే అమెరికా ఆలోచనకు అది ప్రతీకగా భావించారు. భారత్-అమెరికా రక్షణ సహకారం పెరగడంలోనూ ఈ కమాండ్ ముఖ్య వేదికగా నిలిచింది.

# వితంతువులకు గుడ్ న్యూస్ చెప్పిన ఏపీ ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో త్వరలోనే కొత్తగా 2.20 లక్షల మందికి వితంతు పింఛన్లను మంజూరు చేయనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. అర్హులైన మహిళలకు రాబోయే ఒకటి రెండు నెలల్లో ప్రతి నెలా రూ. 4 వేల చొప్పున పింఛను అందించేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఏపీలో ప్రస్తుతం 62.34 లక్షల మందికి సామాజిక భద్రతా పింఛన్లు ఇస్తున్నామని, ఇందుకోసం ఏటా రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి తెలిపారు. దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని స్పష్టం చేశారు. పింఛను తీసుకునే భర్త చనిపోతే, భార్యకు తక్షణమే 'స్పౌజ్ కేటగిరీ' కింద పెన్షన్ బదిలీ చేస్తున్నామని, దీనివల్ల ఇప్పటికే 2.45 లక్షల మందికి లబ్ధి చేకూరిందని చెప్పారు. పింఛన్ల తొలగింపుపై విపక్షాలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 9.56 లక్షల పింఛన్లను తొలగిస్తే... తాము కేవలం నిబంధనల ప్రకారమే 7,856 అనర్హుల పింఛన్లను మాత్రమే తొలగించామని, దివ్యాంగులు, రోగుల పింఛన్లను ఎక్కడా రద్దు చేయలేదని మంత్రి తేల్చి చెప్పారు.

# కులవివక్ష నిర్మూలన లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

భవిష్యత్తులో ప్రధాని, ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, ప్రజాప్రతినిధులు కావచ్చని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడాన్ని ఎవరూ చిన్నతనంగా భావించవద్దని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను బుధవారం ప్రారంభించిన సీఎం అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పాఠశాల రాష్ట్రం మొత్తానికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.27 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రపంచస్థాయి విద్యా సంస్థల వరకు పరిశీలించి విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి సమగ్ర నివేదిక అందించారని చెప్పారు. దాని ఆధారంగానే తెలంగాణ పబ్లిక్ స్కూల్ల ఆలోచనకు రూపం ఇచ్చామని వివరించారు. నాణ్యమైన విద్య అందరికీ చేరాలన్న లక్ష్యంతో ఆరుట్ల గ్రామాన్ని ఎంచుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశాల కోసం భారీ స్పందన రావడం సంతోషకరమని సీఎం పేర్కొన్నారు. 'నో అడ్మిషన్స్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని అన్నారు. పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. నిజాం పాలన, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి



వంటి మహనీయుల స్ఫూర్తి ఉన్న నేలపై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వారి పోరాట స్ఫూర్తి ఇక్కడి విద్యార్థుల్లోనూ కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గంలో ఈ పాఠశాలను ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికీ, ఆరుట్లను ఎంచుకోవడం వెనుక ఇదే కారణమని చెప్పారు. విద్యతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని సీఎం పేర్కొన్నారు. కేవలం చదువు మాత్రమే సరిపోదని, విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలు పెరగాలని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. అక్కడ శిక్షణ పొందిన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వెల్లడించారు. క్రీడల రంగంలోనూ తెలంగాణ మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆరుట్ల విద్యార్థులు ఫుట్‌బాల్ అద్భుతంగా ఆడారని ప్రశంసించారు. క్రీడల్లో వెనుకబాటుతనాన్ని అధిగమించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువచ్చి యువ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపాలని ప్రయత్నించినట్లు తెలిపారు. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. సమాజంలో కులవివక్షను తగ్గించే దిశగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను తీసుకొస్తున్నామని సీఎం చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలని సంకల్పించామని పేర్కొన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ వసతులు, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. తరగతి గదులు, వసతి సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు.

**నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చిన పవన్**

కొన్ని రోజుల క్రితం హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు, తాను ఓ అరుదైన వ్యాధితో పోరాడుతున్నానని, తన అభిమాన నటుడు పవన్ కల్యాణ్‌ను కలవడమే తన కోరిక అని పేర్కొంటూ ఓ వీడియో విడుదల చేశాడు. ఆ వీడియో పవన్ దృష్టికి చేరింది. దీంతో వెంటనే స్పందించిన ఆయన, అభిమాని ఆకాంక్షను నెరవేర్చాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు నేరుగా హనుమకొండలోని నిరంజన్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ నిరంజన్ ప్రదర్శిస్తున్న ధైర్యం, ఆత్మవిశ్వాసం తనను ఎంతగానో కదిలించిందని పవన్ పేర్కొన్నారు. "అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో నిరంజన్ అసాధారణ ధైర్యం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు ఎంతో స్ఫూర్తిదాయకం. అతని మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనికి ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను" అని పవన్ తన పోస్టులో వివరించారు.

తెలంగాణ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

ఈ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, తనకు పూర్తి సహకారం అందించిన తెలంగాణ ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "నా వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు శాఖలోని ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో తెలంగాణ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి అభిమానం తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుందని, వారి మమకారాన్ని జీవితాంతం తన హృదయంలో నిలుపుకొంటానని పవన్ భావోద్వేగంగా రాశారు. చివరగా "ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో చూడాలని కోరుకుంటున్నాను" అంటూ అభిమానికి భరోసా ఇచ్చారు.

### ఆమె గొంతు నొక్కలేరు

# అనితకు మద్దతుగా నారా లోకేశ్

అమరావతి: హోంమంత్రి వంగలపూడి అనితపై వైసీపీ నేత గుడివాడ అమర్ నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యల దుమారం ఏపీ రాజకీయాల్లో మరింత ముదిరింది. ఈ వ్యవహారంపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా అత్యంత తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు యాదృచ్ఛికంగా చేసినవి కావని, వైసీపీ ఐదేళ్ల విఫల పాలనలో పెంచి పోషించిన విషపూరిత రాజకీయ సంస్కృతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో శాంతిభద్రతలు, అభివృద్ధిపై మాట్లాడటానికి ఆ పార్టీ నేతల వద్ద ఎలాంటి సమాధానాలు లేవని లోకేశ్ ఎద్దేవా చేశారు. హోంమంత్రి పదవిలో ఉన్న ఒక మహిళను, అందులోనూ ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకురాలిని పనిగట్టుకుని లక్ష్యంగా చేసుకోవడం వెనుక వైసీపీ వికృత రాజకీయం దాగి ఉందన్నారు. వంగలపూడి అనిత కష్టపడే తత్వానికి, ధైర్యానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనమని లోకేశ్ కొనియాడారు. వైసీపీ నాయకులు ఎంతగా దూషించినా, బాడీ షేమింగ్ చేసినా ఆమె సాధించిన విజయాలను అస్సలు తగ్గించలేరని, ఆమె గొంతును నొక్కలేరని స్పష్టం చేశారు. ఏపీ ప్రజలు ఇలాంటి ద్వేషపూరిత రాజకీయాలను ఎప్పుడో తిరస్కరించారని గుర్తుచేశారు. హోంమంత్రి అనితతో పాటు రాష్ట్రంలోని ప్రతి మహిళకు, ప్రతి దళితుడికి వైసీపీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ..

# కాగితాలపై కాదు క్షేత్రస్థాయిలో చూపించాలన్న హరీశ్ రావు

హైదరాబాద్: తెలంగాణ సరిహద్దు గ్రామాలను భయపెడుతున్న పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ (వెనక్కి తన్నే నీరు) ముంపు సమస్యపై ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సమర్పించిన వినతిపత్రంపై కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ' (ప్రాా) సానుకూలంగా స్పందిస్తూ రాతపూర్వక హామీ ఇచ్చింది. ఈ లేఖకు సంబంధించిన వివరాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం కారణంగా తెలంగాణ పరిధిలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను రెండు విధాలుగా ఆదుకుంటామని అథారిటీ స్పష్టం చేసింది. ఒకటి.. తగిన ఇంజనీరింగ్ పనుల ద్వారా ఆయా గ్రామాలకు ముంపు ముప్పు లేకుండా రక్షించడం. రెండు.. అది సాధ్యం కాకపోతే పునరావాస-పునర్నిర్మాణ చట్టం కింద ఆ భూములను సేకరించి రైతులకు పక్కా నష్టపరిహారం అందించడం. 2025 ఏప్రిల్ 8న జరిగిన అంతర్రాష్ట్ర సమావేశ నిర్ణయాలకు తాము కట్టుబడి ఉన్నామని పీపీఏ తెలిపింది. గోదావరి బేసిన్ పరిధిలోని తెలంగాణ ప్రజల జీవనోపాధిని, గిరిజనుల వ్యవసాయ భూములను కాపాడటానికి శాస్త్రీయ అంచనాలు, సమగ్ర వరద నివారణ చర్యలు తీసుకుంటామని లేఖలో పునరుద్ఘాటించింది. తెలంగాణ ప్రజల ప్రాణాలకు, ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం ముంపు ఆందోళనలను అధికారికంగా గుర్తించి, రక్షణకు హామీ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని హరీశ్ రావు తెలిపారు. అయితే, ఈ హామీలు కేవలం ఆఫీసు ఫైళ్లకే పరిమితం కాకుండా గ్రౌండ్ లెవెల్‌లో సకాలంలో అమలు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సరిహద్దు ప్రజల భద్రత, రైతుల ఉపాధి విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కేంద్రం, పీపీఏ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు కలిసి సమన్వయంతో వ్యవహరించి, ప్రభావితమయ్యే ప్రతి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

# పేదల ఇళ్లు కూలుస్తూ సీఎం రేవంత్ పైశాచిక ఆనందం

మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పార్టీ కార్యకర్తలకు ఎస్ఐఆర్‌పై నియోజకవర్గంలోని వెంకటగిరి వద్ద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిట్లర్ తనకు స్ఫూర్తి అంటూ ముఖ్యమంత్రి చెప్పుకోవడం ఆయన నిజస్వరూపమన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజా బాగోగులు విస్మరించి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్ .. పార్టీ కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఓటరు జాబితా ప్రక్షాళన పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒక్క ఓటు పోకుండా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, మాజీ మంత్రి అజయ్ కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 'ఎల్ నినో' ముప్పు..

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమైంది. ఖరీఫ్ 2026 సన్నద్ధతపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే చాలా తక్కువగా వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ముప్పు పొంచి ఉన్న జాబితాలో మన తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని కీలక వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలు ఉన్నాయి. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, ఝార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ ఉన్నాయి. ఈ నేపథ్యంలో, శివరాజ్ సింగ్ చౌహాన్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు తగ్గితే రైతులు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఉన్న జిల్లా అధికారులు, రాష్ట్రాల వ్యవసాయ విభాగాలు, కృషి విజ్ఞాన్ కేంద్రాలు, ఇతర అనుబంధ సంస్థలతో తక్షణమే సమన్వయ సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. కరువు లాంటి పరిస్థితులు ఎదురైతే ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

### మంగళగిరి-తాడేపల్లికి మహర్దశ.. రూ.1,167 కోట్ల

# ప్రాజెక్టుకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గ ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న తీవ్రమైన మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంటీఎంసీ) పరిధిలో సుమారు రూ.1,167 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. తాడేపల్లిలోని ప్రాతూరు రోడ్డులో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి లోకేశ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి నారా లోకేశ్ తన హామీ నెరవేర్చడంపై దృష్టి సారించారు. తొలి ప్రాధాన్యతగా భూగర్భ డ్రైనేజీకి సంబంధించిన డీపీఆర్‌లు సిద్ధం చేయించి, నిధుల మంజూరుతో పాటు పరిపాలన అనుమతులు కూడా వేగంగా తీసుకువచ్చారు. ఈ ప్రాజెక్టుతో మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పునరుద్ఘాటించారు. అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులకు టీడీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. దశాబ్దాల నాటి తమ చిరకాల వాంఛ నెరవేరుతుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

రెండు దశల్లో బృహత్తర నిర్మాణం

ఈ యూజీడీ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో రెండు దశలుగా చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.1,167.50 కోట్లు కాగా, మొదటి దశ పనులకు రూ.604.32 కోట్లు, రెండో దశకు రూ.563.18 కోట్లు కేటాయించారు. రాజధాని గ్రామాలైన బేతపూడి, నవులూరు, యర్రబాలెం, నిడమర్రు, పెనుమాక, ఉండవల్లి మినహా మిగిలిన ఎంటీఎంసీ ప్రాంతమంతా ఈ ప్రాజెక్టు పరిధిలోకి వస్తుంది. ప్రాజెక్టులో భాగంగా మొత్తం 531 కిలోమీటర్ల పొడవైన పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను నిర్మించనున్నారు. ఇందులో ఫేజ్-1లో 300 కి.మీ., ఫేజ్-2లో 231 కి.మీ. మేర పనులు చేపడతారు. మురుగునీటిని శుద్ధి చేసేందుకు మొత్తం 20 మురుగునీటి శుద్ధి కేంద్రాలను (ఎస్టీపీ) ఏర్పాటు చేయనున్నారు. వీటి మొత్తం సామర్థ్యం రోజుకు 47.51 మిలియన్ లీటర్లు (ఎంఎల్‌డీ)గా ఉంది. ఆధునిక ఎస్‌బీఆర్ టెక్నాలజీతో 14 ఎస్టీపీలు, ఎఫ్‌బీ టెక్ ప్యాకేజ్డ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లుగా మరో 6 కేంద్రాలను నిర్మిస్తారు. వీటితో పాటు 18 లిఫ్ట్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మంగళగిరి-తాడేపల్లి ప్రాంత రూపురేఖలు మారడంతో పాటు, ప్రజారోగ్యానికి భరోసా లభిస్తుంది. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ్, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యాటకాభివృద్ధికి అనుగుణంగా బుల్లెట్ రైళ్లు

హైదరాబాద్: రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి దోహదపడేలా ప్రతిపాదిత బుల్లెట్(హైస్పీడ్)రైలు ప్రాజెక్టులు రావాలని.. ఈ మేరకు నేషనల్ హైస్పీడ్ రైలు కార్పొరేషన్ లిమిటెడ్‌తో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. హైస్పీడ్ రైలు ప్రాజెక్టులు, వరంగల్ ఎయిర్‌పోర్టుపై హైదరాబాద్ ఎంసీహెచ్ఆర్‌డీలో మంగళవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత హైదరాబాద్-పుణె కారిడార్‌పై చర్చించారు. ఈ మార్గంలో కోకాపేట, వికారాబాద్‌లో స్టేషన్లు వచ్చేలా ప్రతిపాదనలు ఉన్నట్లు అధికారులు వివరించారు. సీఎం స్పందిస్తూ అనంతగిరిలో స్టేషన్ ఏర్పాటు చేసేలా చూడాలని సూచించారు. హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులో మన్ననూరు వద్ద ప్రతిపాదిత స్టేషన్‌కు నల్లమల పేరుతో ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ మార్గంలో మన్ననూరు తర్వాత సోమశిల వద్ద కూడా స్టేషన్‌ను నేషనల్ హైస్పీడ్ రైలు కార్పొరేషన్ ప్రతిపాదించింది. వరంగల్ ఎయిర్‌పోర్టు నిర్మాణంలో కాకతీయ సామ్రాజ్య వైభవం, చారిత్రక వారసత్వం ప్రతిబింబించేలా డిజైన్లు ఉండాలని సీఎం సూచించారు. ఎయిర్‌పోర్టు ప్రవేశద్వారం వద్ద భారీ ఐలాండ్ నిర్మించాలని అందులో రాణి రుద్రమదేవి, రుద్రదేవుడి విగ్రహాలతోపాటు భారీ నంది విగ్రహాన్ని ఏర్పాటుచేసే అవకాశాల్ని పరిశీలించాలని సూచించారు. సమావేశంలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, టీజీఐఐసీ కమిషనర్ శశాంక, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్‌అండ్‌బీ కార్యదర్శి ప్రావీణ్య పాల్గొన్నారు.

### వనరుల కొరత లేదు.. నమ్మకం లోపమే

# అసలు సమస్య.. జీ7లో ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా వనరులకు కొరత లేదని, కేవలం పరస్పర నమ్మకం లోపించడం వల్లే ప్రధాన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో భాగంగా మంగళవారం నిర్వహించిన 'ఔట్‌రీచ్ సెషన్'లో ఆయన ప్రసంగించారు. నేటి ప్రపంచంలో పరస్పర విశ్వాసమే అత్యంత విలువైన వ్యూహాత్మక ఆస్తి అని ఆయన అభిప్రాయపడ్డారు. "నూతన భాగస్వామ్యాల నిర్మాణం, అంతర్జాతీయ సంఘీభావం పునరుద్ధరణ" అనే అంశంపై జరిగిన ఈ సమావేశంలో మోదీ ప్రసంగిస్తూ.. "ప్రపంచం వనరుల కొరతతో కాకుండా, నమ్మకం కొరతతో సతమతమవుతోంది. ఈ విశ్వాసాన్ని తిరిగి పునరుద్ధరించుకోవడంపైనే మన భాగస్వామ్యాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది" అని స్పష్టం చేశారు. ఈ మేరకు తన అభిప్రాయాలను సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనే భారతీయ తత్వశాస్త్రం "వసుధైవ కుటుంబకం" గురించి మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. దాత-గ్రహీత సంబంధాల నుంచి ప్రపంచం బయటపడాలని, ఆత్మగౌరవం, పరస్పర గౌరవంతో కూడిన సమాన భాగస్వామ్యాల వైపు పయనించాలని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ సౌర కూటమి, మిషన్ లైఫ్ వంటి కార్యక్రమాల ద్వారా భారత్ ప్రపంచ సహకారానికి ఏ విధంగా కృషి చేస్తోందో ఆయన వివరించారు. 'గ్లోబల్ సౌత్' దేశాల గళాన్ని అంతర్జాతీయ వేదికలపై వినిపించడంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందని మోదీ పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో భాగంగా కెనడా ప్రధాని మార్క్ కార్నీతో పాటు పలువురు ప్రపంచ నేతలతో మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు.

# హాలహర్వి టోల్ గేట్ వద్ద నిద్రమత్తు వదిలిస్తున్న కానిస్టేబుళ్లు




నందవరం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 17:రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నందవరం మండలం హాలహర్వి టోల్ గేట్ వద్ద పోలీసులు వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి కానిస్టేబుళ్లు వీరేశ్, రాజ్ కుమార్‌లు విధులు నిర్వహించారు. రాత్రి వేళల్లో నిద్రమత్తుతో ప్రయాణిస్తున్న లారీ, బస్సు డ్రైవర్లను గుర్తించి వాహనాలను నిలిపివేయించారు. అనంతరం వాటర్ బాటిళ్లతో వారి ముఖాలు కడిగించి, పూర్తిగా నిద్రమత్తు వదిలిన తర్వాతే వాహనాలను ముందుకు పంపుతున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని కానిస్టేబుళ్లు తెలిపారు. జాతీయ రహదారిపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రైవర్ల ప్రాణాల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. డ్రైవర్లు సైతం పోలీసుల ఈ చర్యను అభినందిస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి: మండల విద్యాధికారులు




మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 17:మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని మండల విద్యాధికారులు ఎన్. నాగభూషణ్, ఆర్. రాగన్న సూచించారు. స్థానికంగా ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐదేళ్లు నిండిన పిల్లల నమోదు, అభ్యసన ప్రగతి కార్యక్రమం, పాఠశాల నిర్వహణ నిధుల్లో మిగులు మొత్తం, పాఠశాల సంసిద్ధత కార్యక్రమం, బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, విద్యార్థుల ఆధార్ నవీకరణ, రాష్ట్ర విద్యా కార్యక్రమాలు, పునాది అక్షరాస్యత-సంఖ్యా జ్ఞానం అంశాలపై చర్చించారు. 'యోగాంధ్ర' నమోదును ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆదేశించారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఏపీ ఆదర్శ పాఠశాల రచ్చుమర్రి విద్యార్థులకు రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు రావడం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలకలడోన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వగరూరు విద్యార్థులు 560కి పైగా మార్కులు సాధించడంపై ఆయా ప్రధానోపాధ్యాయులను మండల విద్యాధికారులు, తోటి ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

# ఐజ మండల విద్యార్థి విద్యార్థులకు అందుబాటులో సీబీఎస్సీ కళాశాల



జోగులాంబ, శివసూర్య జూన్ 17 జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల కేంద్రంలో దాదాపుగా 100 చుట్టుపక్కల గ్రామాలకు సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ అందించాలని ఏకైక లక్ష్యంతో తక్కువ ఫీజు అత్యాధునిక ఫర్నిచర్ అనుభవజ్ఞులైన సీనియర్ ఫ్యాకల్టీ టీచర్లతో ఈరోజు గ్రాండ్గా ప్రారంభం చేయబోతున్న సీబీఎస్సీ పాఠశాలను ప్రారంభం చేస్తున్న శుభ సందర్భంగా ప్రిన్సిపాల్ మహేందర్ అటు స్టేట్ సిలబస్ దాదాపుగా 15 సంవత్సరాల నుండి అక్షర స్కూల్తో 100% పదో తరగతి ఉత్తీర్ణతతో అదే వరవడితో సెంట్రల్ సిలబస్ కళాశాలను ప్రారంభం చేస్తున్న శుభ సందర్భంగా ఐజ పట్టణమే కాక దాదాపుగా 100 గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు సరసమైన ఫీజులతో నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఏకైక లక్ష్యంతో ఏర్పాటు చేయబోతున్న సెంట్రల్ సిలబస్ పాఠశాల లో చేర్పించి విద్యార్థుల తల్లిదండ్రుల లో ఆనందం చూడాలని మా ఏకైక సంకల్పాన్ని మన్నించి చాలామంది విద్యార్థులు నవోదయ కోచింగ్ తీసుకుని చాలామందికి నవోదయలు సీట్లు రాక సే స్టేట్ సిలబస్ చదివించుకోలేక సెంట్రల్ సిలబస్ చదివించాలంటే అందుబాటులో లేని కళాశాలలో ప్రైవేట్ లో చదివించాలంటే లక్షల్లో ఫీజుల మోత భరించలేక అటువంటి తల్లిదండ్రుల ఆలోచనకు అనుగుణంగా సెంట్రల్ సిలబస్ ను ఐజలో చేయడమైనదని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మహేందర్ మండల ప్రజలకు కోరాడు''''''''

## ప్రమాణ స్వీకారోత్సవానికి పెద్ద సంఖ్యలో అర్చకులు హాజరు కావాలి -- రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ



పాలమూరు, శివసూర్య, జూన్ 17:ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ జిల్లాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్య అర్చకులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు, లక్ష్మీకాంతాచార్యులు, జ్ఞానేశ్వర్, చంద్రశేఖర్తో పాటు తాలూకా ఇన్‌చార్జీలు, మండల ఇన్‌చార్జీలకు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.రేపు జరిగే ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, యెన్నం శ్రీనివాసరెడ్డి ఎంపీ, బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాసులు పొన్నం సుబ్రహ్మణ్యం దౌలతాబాద్ వాసుదేవ శర్మ తదితర ప్రముఖులు పాల్గొననున్నారని, అర్చకులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## ఐజలో “మన ఊరు -- మన గుడి” కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



జోగులాంబ, శివసూర్య, జూన్ 17: జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ తుముకుంట రోడ్డులో వెలసిన జమ్ములమ్మ, ఎల్లమ్మ ఆలయాలను జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు దర్శించుకుని అమ్మవారి శుభాశీస్సులు పొందారు.అనంతరం ఆలయ అర్చకులను శాలువాతో సత్కరించి, “మన ఊరు -- మన గుడి” కార్యక్రమంలో భాగంగా అమ్మవారి విశేష మహిమలు, ఆలయ విశిష్టత గురించి భక్తులకు వివరించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు, భక్తాదులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వికాస తరంగిణి డీ.డీ.ఎన్.ఏస్. ఆధ్వర్యంలో చాలీసా విష్ణు సహస్రనామం



జోగులాంబ, శివసూర్య జూన్ 17 గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి అర్చకుడికి శాలువాతో ఘన సత్కారం చేసిన జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



భాగ్యనగరం, శివసూర్య, జూన్ 17: హైదరాబాద్ నగరంలో ప్రముఖ దేవాలయాల్లో వెలసిన స్వర్ణ గిరి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉపాలయ అర్చకుడు ఎల్కూరు గోవర్ధన్ స్వామిని జోగులాంబ గద్వాల జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గోవర్ధన్ గారు తమ గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసి ఆతిథ్యం స్వీకరించాలని కోరగా, ఆహ్వానాన్ని స్వీకరించిన చక్రవర్తి చార్యులు వారికి శుభాశీస్సులు అందజేశారు. అనంతరం మంగళశాసనాలు తెలియజేస్తూ, వారి సేవలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పరస్పర ఆత్మీయత, సనాతన ధర్మ పరిరక్షణకు అర్చకుల ఐక్యత ఎంతో ముఖ్యమని ఆచార్య చక్రవర్తి చార్యులు పేర్కొన్నారు.

# పెదకాకానిలో అభివృద్ధి పనులు ప్రారంభం..

పెదకాకాని మండలం పాతూరులో రూ.42 లక్షలతో పి. ఎం. అభియా పథకం క్రింద హెల్త్ సెంటర్ కేంద్రానికి పొన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రాణం మార్కండేయ బాబు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తుందన్నారు. త్వరలో హెల్త్ క్లినిక్ సిబ్బంది ప్రజల దగ్గరకు వచ్చి వారికి ఆరోగ్యం పరీక్షలు చేయబోతున్నారని తెలిపారు.పెదకాకాని మండలంలో 15వ ఫైనాన్స్ నిధులు ఒక్కొక్క భవనం రూ.36 లక్షలతో పెదకాకాని గ్రామంలో -1,నంబూరు గ్రామంలో -1,కొప్పురావూరు గ్రామంలో -1,వెనిగండ్ల గ్రామంలో -1, తక్కెళ్ళపాడు గ్రామంలో -1, పీ.ఎం. అభియా పథకం క్రింద 7 భవనాలు నిర్మించబోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## జిన్నారం శివాలయం అభివృద్ధికి 36 లక్షల రూపాయలు అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

శివాలయం మండప నిర్మాణానికి శంకుస్థాపన.

గతంలో దేవాలయం అభివృద్ధికి 16 లక్షల రూపాయల సొంత నిధుల విరాళం

జూన్17సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో గల శ్రీ జీవన జ్యోతిర్లింగ శివాలయం ఆవరణలో 36 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించనున్న శివాలయం మండపం నిర్మాణ పనులకు బుధవారం ఉదయం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. దేవాలయం అభివృద్ధికి గతంలో 16 లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తహసిల్దార్ ఆంథోనీ, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు.

## ఖాజిపల్లి జిఎంఆర్ కాలనీలో ప్రజలకు సకల సౌకర్యాలు

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జూన్17గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి జిఎంఆర్ కాలనీలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని.. త్వరలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఖాజిపల్లి పరిధిలోని జిఎంఆర్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సర్వేనెంబర్ 181 లో ప్రజల సౌకర్యార్థం గుడి, మసీదు, చర్చి, స్మశాన వాటిక, అంగన్వాడి, చట్ పూజ ఘాట్, క్రీడా మైదానం, ప్రాథమిక పాఠశాల నిర్మాణాలకు త్వరలో స్థలాలు కేటాయించి..భవన నిర్మాణాల పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ కాలనీలో సీసీ రోడ్డు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణాలకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిఎంఆర్ కాలనీలో గ్రామ దేవత గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్.తహసిల్దార్ ఆంథోనీ, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన

డొక్కు సీతమ్మ పథకం ద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతోపాటు పుస్తకాలు యూనిఫామ్ బ్యాగులు షూస్ ఉచితం

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత విద్యతోపాటు డొ క్కా సీతమ్మ పథకం ద్వారా మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతుందని రేపల్లె మండల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు తెలియజేశారు బుధవారం ఆయన మాట్లాడుతూ రేపల్లె మండలంలో 75 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని పురపాలక సంఘంలో 17 పాఠశాలలు ఉన్నాయన్నారు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 88 మంది ఉపాధ్యాయులు రేపల్లె పురపాలక సంఘంలోని పాఠశాలలో 39 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని మీరంతా నిష్ణాతులను ఉపాధ్యాయులని తెలియజేశారు మండలంలో, పట్టణంలో కలిపి 17 ఉన్నత పాఠశాలలో ఉన్నాయని తెలియజేశారు పాఠశాలల లో విద్యార్థులు చేరిన తర్వాత వెంటనే వారికి పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ డ్రస్సులు షూస్ బెల్ట్ బ్యాగు అనంతరం జరుగుతుందని ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపి విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు ఉన్నత పాఠశాలలో కూడా మధ్యాహ్న భోజనం జరుగుతుందని ఆయన తెలియజేశారు వారానికి ఐదు రోజులు ప్రతి విద్యార్థికి ఒక గుడ్డు అందించడం జరుగుతుందన్నారు దాంతో పాటుగా వా రంలో చిక్కిలు రాగిజావా అందించడం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించినట్లు అవుతుందన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అన్ని తరగతులలో విద్యార్థుల శాతం పెరిగిందని తెలియజేశారు గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు మండలంలో తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించేందుకు ఉత్సాహం చూపుతున్నారంటంలో ఎటువంటి సందేహం లేదన్నారు ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని కోరుతున్నారని ఆయన తెలియజేశారు ఏ పాఠశాలలోనూ ఎంత మంది విద్యార్థులే ఉండాలని నిబంధన ఏమీ లేదని ఎంతమంది విద్యార్థులు చేరిన అవసరమైతే సెక్షన్లు పెంచుకోవడం జరుగుతుందని విద్యార్థులకు సీట్లు లేవనే పరిస్థితి ఎక్కడ ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

# జె ఈ ఈ మెయిన్స్ లో మౌంట్ ఫోర్ట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

జేఈఈ మెయిన్స్ నందు మౌంట్ ఫోర్ట్ పాఠశాలలను పూర్వ విద్యార్థుల విజయ ప్రభంజనం. ఇటీవల విడుదల అయినటువంటి జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ ఫలితాల నందు మా పూర్వ విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ విభాగంలో జి. నీలేష్, ఎన్ఐటి-సూరత్ నందు; మెకానికల్ విభాగం నందు సిహెచ్. రాకేష్, ఎన్ఐటి-వరంగల్ నందు; ఐటి విభాగంలో యం. అనన్య, ఐఐటి- గ్వాలియర్ నందు; కెమిస్ట్రీ విభాగంలో జి. సాహితీ ఐఐటి-ఖరగపూర్ నందు సీట్లు సాధించడం జరిగిందిఅని.ఈ సందర్భంగాబుధవారం పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ర్యాంకులు పొందిన విద్యార్థులను అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాక భవిష్యత్తులో కూడా ఉన్నత స్థాయికి చేరుకుని పాఠశాల కీర్తిని అందరికీ చాటేలా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో మేము అభ్యసించిన అకాడమిక్ స్టాండర్డ్స్ మరియు జ్ఞానం వలన మేము ఈ ర్యాంకులు సాధించడానికి ఎంతో దోహదం చేశాయని తెలిపారు.

## ఆర్. ఓ ప్లాంట్ ను ప్రారంభించిన ధూళిపాళ్ళ

:పొన్నూరు మండలంలోని చింతలపూడి గ్రామంలో చింతలపూడి గ్రామ వాస్తవ్యులు కీ॥శే మరుపూడి శేషగిరిరావు భార్య మంగమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారుడు మారుపూడి రాఘవేంద్రరావు భార్య ప్రత్యూష ఇచ్చిన 5.00 లక్షల రూపాయల విరాళం తో వాటర్ ఫ్లాట్ నిర్మాణానికి కావాల్సిన మిగులు మొత్తని సంగం డెయిరీ వారి సి ఎస్ ఆర్ జూ= నిధుల నుండి 3.52 లక్షలు రూపాయలతో చింతలపూడి గ్రామంలో నిర్మించిన ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ప్రజా ఆర్. ఓ. వాటర్ ప్లాంట్ ను బుధవారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రారంభించారు.నిరంతరం నీటి నాణ్యతను పరీక్షించి అత్యుత్తమమైన ఆరోగ్యకరమైన త్రాగునీటిని అందించడమే మా ప్రధాన లక్ష్యం అని కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధుల బారిన పడకుండా, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో అత్యధినిక టెక్నాలజీ ఈ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందని ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల కోరారు.ఈ కార్యక్రమంలో డి ఈ వెంకటేశ్వర రావు, మేనేజర్ ఆదినారాయణ, డైరెక్టర్ దేవురెడ్డి వెంకటసుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఘంటా ప్రసాద్ ,గ్రామ ప్రజలు, పాల ఉత్పత్తి దారులు,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ 1కోటి 15లక్షల నిధులతో అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణం

పట్టణంలో 13వ వార్డులో రూ. 1 కోటి 15 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ (యూ పి ఎహ్ సి ) ను బుధవారం ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందిఅని రాష్ట్రరెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖామంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలియజేశారు . ఈ సందర్భంగా విధుల్లో చేరిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందిఅని . పట్టణ పేదలకు సైతం మెరుగైన, ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అర్బన్ హెల్త్ సెంటర్లను బలోపేతం చేస్తోందిఅనిఅ న్నారు వీటి ద్వారా సుమారు 72 రకాల ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందులు మరియు స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయిఅని సాధారణ ఓపీ (ఓ పి ), మాతా శిశు సంరక్షణ, టీకాలు మరియు టెలిమెడిసిన్ ద్వారా స్పెషలిస్ట్ సేవలు కూడా లభిస్తాయిఅనిచెపేరు ఈ అర్బన్ సెంటర్ ద్వారా రేపల్లె పట్టణ ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పేదల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందిఅని చెప్పేరు.

# సుదన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సుదన్‌పల్లి గ్రామానికి చెందిన కోడెపాక స్వప్న సాగర్‌కు ఇళ్ళు మంజూరైంది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. సర్పంచ్ ఆకారపు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతోందని చెప్పారు.లబ్ధిదారుడు కోడెపాక స్వప్న సాగర్ ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోడెపాక ప్రమీల సారయ్య, ప్రశాంత్, శ్రీకాంత్, నరేష్, మహేందర్ గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## బూర్గుల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం
## ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి

పాల్గొన్న వార్డ్ సభ్యులు మరియు ఉపాధ్యాయులు




ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలోనే ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజు అక్షరభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అకాడమీ సంవత్సరంలో 20 మంది కొత్త విద్యార్థులు అడ్మిషన్ పొందడం జరిగింది. కావున పాఠశాల సిబ్బంది ఈ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో కొత్తగా అడ్మిషన్లు అవడం చాలా సంతోషకరమని ప్రైవేట్ పాఠశాలల దీటుగా గవర్నమెంట్ పాఠశాలలు పనిచేయాలని సూచించారు. పాఠశాలకు ఇలాంటి సౌకర్యాలు కావాలన్నా కల్పిస్తామని ఉన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి తో పాటు ఉపసర్పంచ్ శివలీల వార్డ్ సభ్యులు రాజేందర్ కవితా సత్యనారాయణ స్వప్న తేజ రాము పవన్ కుమార్ సంతోష్ కుమార్ గౌడ్ హరీశ్వర్ శేఖర్ జంగమ్మ జంగయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయురాలు మరియు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు దొరకక నల్లరేగడి గుండెల్లో ఆవేదన

### ఈనెల 22న భద్రాద్రి కలెక్టరేట్ ముట్టడికి ఎస్సీ రైతుల సమర శంఖం

### నిబంధనలతో ఆగమవుతున్న దళిత కర్షకులు




?అశ్వారావుపేట తరతరాలుగా ఆ భూమినే నమ్ముకుని, చెమటోడ్చి దేశానికి అన్నం పెడుతున్న ఎస్సీ రైతుల పొలాల్లో ఇప్పుడు కన్నీళ్లు పారుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నా చేతిలో 'పట్టా పాస్ పుస్తకం' లేదనే ఒకే ఒక్క కారణంతో దళిత రైతుల నోట్లో మట్టి కొట్టేలా ఉన్నాయి ప్రభుత్వ నిబంధనలు. ఎరువులు కావాలంటే ఆన్‌లైన్‌లో పట్టా సర్వే నెంబర్లతో బుక్ చేసుకోవాలనే కఠిన నిబంధన ఎస్సీ రైతుల పాలిట శాపంగా మారింది. ఈ వివక్షపై, ప్రభుత్వ ఉదాసీనతపై పోరుబాట పట్టేందుకు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి సమర శంఖం పూరించింది. ?ఈనెల 22వ తేదీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీ ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్ బుధవారం ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు.

**?నిబంధనల ఉచ్చు.. దక్కని ఎరువులు!**

?ఏజెన్సీ జిల్లాల్లోని ఎస్సీ రైతుల భూసమస్య దశాబ్దాలుగా నలుగుతూనే ఉంది. సాగు హక్కులు ఉన్నా, సాంకేతిక కారణాలతో వీరికి పట్టా పాస్ పుస్తకాలు అందలేదు. ఇదే తరుణంలో ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆన్‌లైన్ నిబంధనలు వీరిని కోలుకోలేని దెబ్బ తీశాయి. ?ఎరువుల కొనుగోలుకు ఆన్‌లైన్‌లో పట్టా, సర్వే నెంబర్లు నమోదు చేయడం తప్పనిసరి చేశారు.?పట్టా పుస్తకాలు లేకపోవడంతో ఎస్సీ రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన యూరియా, డీఏపీ వంటి ఎరువులు అందకుండా పోతున్నాయి. ?వానాకాలం సీజన్ ముంచుకొస్తున్న తరుణంలో ఎరువులు దొరకక, పంటలు పండక దళిత కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది.తరతరాలుగా భూమిని నమ్ముకున్న రైతుకు ఎరువులు ఇవ్వకపోవడం అన్యాయమని ఆన్‌లైన్ నిబంధనల పేరుతో ఎస్సీ రైతుల పొట్టగొట్టడాన్ని సహించేది లేదన్నారు. ?షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నారు. ఈ పోరాటానికి మద్దతుగా జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ?ఈ నిరసన కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదని, ఎస్సీ రైతుల ఆత్మగౌరవ పోరాటమని కృపాకర్ స్పష్టం చేశారు. ఏజెన్సీ పరిధిలోని బాధిత ఎస్సీ రైతులు, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా, భారీ సంఖ్యలో తరలివచ్చి ఈనెల 22న జరగబోయే కలెక్టరేట్ నిరసనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హక్కులు సాధించే వరకు, ఎరువుల పంపిణీ సజావుగా సాగే వరకు వెనకడుగు వేసేది లేదని హెచ్చరించారు.

## బండోనీగూడలో గుంటి మల్లన్న విగ్రహా,ధ్వజ స్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



నందిగామ మండల పరిధిలోని బండోనీగూడ గ్రామంలో భక్తుల ఆరాధ్య దైవమైన గుంటి మల్లన్న విగ్రహా,ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్సి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి,ఆధ్యాత్మిక పరిరక్షణకు తన వంతు సహకారంగా గుంటి మల్లన్న విగ్రహం ఏర్పాటుకు రూ.3.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు.గ్రామ ప్రజల ఐక్యత,భక్తి భావానికి ఈ విగ్రహం ప్రతీకగానిలుస్తుందన్నారు.కార్యక్రమంలో పూజారులు శివానందం,కర్ణాకర్ చేగుర్ సింగిల్ విండో డైరెక్టర్ జాలగూడెం అనిత సాములయ్య,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బండ మల్లేష్, మాజీ వార్డు నెంబర్ బండ నరసింహ,నర్సప్ప గూడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిల్ కుమార్, బండ శ్రీశైలం,బండ అశోక్,బండ కుమార్, జెట్ట మహేందర్,చేగుర్ పబ్బే నరేందర్,జాల గూడెం శ్రీశైలం,నర్సిమ మరియు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు,యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దేముల్‌లో ఎస్‌వీఎస్ కిడ్స్ వరల్డ్ ప్రారంభం.

- స్వామి వివేకానంద స్కూల్ ఆధ్వర్యంలో "ఎస్‌వీఎస్ కిడ్స్ వరల్డ్ కంప్లీట్ ప్లే స్కూల్.
- అతి తక్కువ ఫీజులు, బస్సు సౌకర్యంతో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం.
- కరస్పాండెంట్ కే. కరుణాకర్ రెడ్డి.



తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద స్కూల్ ఆధ్వర్యంలో "ఎస్‌వీఎస్ కిడ్స్ వరల్డ్ కంప్లీట్ ప్లే స్కూల్" ఏర్పాటు చేయబడిందని కరస్పాండెంట్ కే కరుణాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ జయంతి తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ కే. కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ పి. జయంతి మాట్లాడుతూ, పెద్దేముల్ మండలంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ ప్లే స్కూల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.చిన్నారుల మేధో వికాసం, సృజనాత్మకత, ప్రాథమిక విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన అందించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే అతి తక్కువ ఫీజులతో పాటు విద్యార్థుల రాకపోకలకు బస్సు సౌకర్యం కూడా అందుబాటులో ఉంచినట్లు వివరించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు బలమైన పునాది అవసరమని, ఆ దిశగా ఎస్‌వీఎస్ కిడ్స్ వరల్డ్ కంప్లీట్ ప్లే స్కూల్ ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను స్వామి వివేకానంద పాఠశాల మరియు ఎస్‌వీఎస్ కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్‌లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి: కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య



సిద్దిపేట, జూన్ 17: ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బ్యాక్‌లాగ్ ఖాళీలను ప్రత్యేక నియామక డ్రైవ్ ద్వారా వీలైనంత త్వరగా భర్తీ చేయాలని, పదోన్నతుల్లో పూర్తి పారదర్శకత పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అ ది . కా ం ఁ ు ల న ు ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో టిజిఎస్పిడిసిఎల్ సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రిజర్వేషన్ అమలు, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ, పదోన్నతులు, సేవా అంశాలు మరియు ఇతర సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా కల్పించిన రిజర్వేషన్ విధానాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఉద్యోగుల హక్కులను పరిరక్షించే దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.సంస్థలో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలను గుర్తించి వాటిని త్వరితగతిన భర్తీ చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని సూచించిన ఆయన, ఉద్యోగుల సంక్షేమం, సమాన అవకాశాలు మరియు రిజర్వేషన్ విధానాల సమర్థవంతమైన అమలుపై కమిషన్ ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు.సమావేశంలో చర్చించిన అంశాలపై త్వరితగతిన కార్యాచరణ నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం టిజిఎస్పిడిసిఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యకు మొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్,టిజిఎస్పిడిసిఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, కమిషన్ డీడీ రమాదేవి, దళిత నాయకుడు బిట్ల వెంకటేష్, ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా




వికారాబాద్ జిల్లా ప్రతినిధి:వికారాబాద్ బుధవారం ఎన్కెపల్లి (అంబేద్కర్) చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అవగాహనపై యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని అలాంటి యువత తప్పనిసరిగా ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గోవాలన్నారు. జూన్ 25 నుండి జూలై 26 వరకు ఇంటింటి గణన నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా పారదర్శకంగా ఉండేందుకు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా యువజన, సంక్షేమ సంఘాలు బూతు స్థాయి అధికారులకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.ఇంటింటి సర్వే కారణంగా అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులను జాబితాలో లేకుండా చేసేందుకు ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరికి ఒకే ఓటు కలిగి ఉండేలా, ప్రతి ఇంటి ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉండే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. తప్పులు లేని ఓటరు ముసాయిదాను రూపొందించుకునేందుకు ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారం అవసరమని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఎస్ఐఆర్ కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఎస్ఐఆర్ పై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించి ఓటరుగా నమోదు చేసుకోవడం మన బాధ్యతగా గుర్తించాలని ఆమె తెలిపారు. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, సమాజ శ్రేయస్సు మరియు ప్రజాస్వామ్య బలోపేతానికి సంబంధించిన ప్రతి కార్యక్రమంలోనూ ముందుంటుందని ఆమె అన్నారు. నేటి యువత దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తులని అందువల్ల 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకుని, మన ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములు కావాలని అన్నారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ 2ఖ రన్‌లో ఇంత పెద్ద ఎత్తున అధికారులు, యువత పాల్గొనడం సంతోషక సంతోషకరమని ఆమె అన్నారు. ఎస్ఐఆర్ 2026 లో భాగంగా కొత్తగా ఓటరు హక్కు సాధించిన యువతకు జిల్లా ఎస్పి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంకటాచారి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జిల్లా యువజన క్రీడల అధికారి సత్తార్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నేమత్ అలీ, పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రస్తుతం ఉన్న భూముల మార్కెటింగ్ ఆధారంగా ధరలను నిర్ధారించాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ :బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని పలు ప్రాంతాల్లో పవర్ గ్రిడ్ ద్వారా 765 కెవి లైన్ల ఏర్పాటుకు భూ సేకరణకు సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పవర్ గ్రిడ్ చేపట్టే పనుల నిమిత్తం రైతులతో చర్చల సమావేశం నిర్వహించాలన్నారు. పవర్ గ్రిడ్ నుండి ఇచ్చే నష్టపరిహారంపై రైతుల అభిప్రాయం మేరకు భూ సేకరణకు అధికారులు చొరవ తీసుకొని పవర్ గ్రిడ్ అధికారులకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. వెంకటాచారి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, ఆర్డీఓలు వాసు చంద్ర, అనిత, పవర్ గ్రిడ్ డీజీఎం దామోదర్ నాయుడు,తహసీలదార్లు, పవర్ గ్రిడ్ అధికారులు పాల్గొన్నారు.

## గంజి రైతుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తాం.

- ది గ్రేట్ గ్రెయిన్ అండ్ స్వీట్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కటకం వీరేందర్.
- కటకం వీరేందర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరైన ఎమ్మెల్యే.
- తాండూరు పట్టణంలోని సల్ల గార్డెన్ లో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం.






తాండూర్‌గంజి రైతుల అభ్యున్నతికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో అహర్నిశలు కృషి చేస్తామని నూతన అధ్యక్షులు కటకం వీరేందర్ పేర్కొన్నారు. బుధవారం తాండూర్ పట్టణంలోని ది గ్రెయిన్ అండ్ స్వీట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బియ్యన్ మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ గంజి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గంజి రైతులు, వ్యాపారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొంటూ, త్వరలోనే తాండూర్ ప్రజల కోసం కంది బోర్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు కటకం వీరేందర్ మాట్లాడుతూ.... తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తాండూర్ పట్టణ ప్రజలకు, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గంజి రైతుల అభ్యున్నతి, వ్యాపారుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురైన తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో అసోసియేషన్ అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ధారా సింగ్, తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బనకరి కృష్ణ, కార్యదర్శి ధర్మేది ప్రభు, జాయింట్ సెక్రటరీ నాగారం జగదీశ్వర్, కోశాధికారి చిట్టెపు భోజిరెడ్డి, సభ్యుడు బాలేశ్వర్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు బచ్చురాం కు ఘన సన్మానం ...



వనపర్తి జూన్ 17:(అంబటి స్వామి ప్రతినిధి). వనపర్తి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు బచ్చు రాంను బుదవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. బచ్చురాంకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బచ్చు రాము వనపర్తికి ఎన్నో సేవా కార్యక్రమాల చేపట్టారని ఆయన చెప్పారు. ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలకు ఉచిత టాయిలెట్స్ కట్టించడంలోఎంతో కృషి చేశారన్నారు. పట్టణ ఆర్యవైశ్యులకు, ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తున్నారని ఆయన చెప్పా రు. విశ్వకర్మ పథకం గురించి వేల మందికి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకపోయారని ఆయన తెలిపారు . అదేవిధంగా పిలిస్తే పలికే బచ్చు రాము కు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం వల్ల డాక్టరేట్ అవార్డు రావడం జరిగిందన్నారు . ఆర్యవైశ్య సంఘం తో పాటు బిజెపిని బలోపేతం చేసి రాబోయే కాలంలో ఇంకా ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, మాజీ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి కోస్గిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.



నారాయణపేట జూన్ 17 :నారాయణ పేట జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధి లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను వేగ వంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. టీయూఎఫ్ ఐ డీ సీ, కడ, ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ. 352.50 కోట్ల వ్యయంతో కోస్గి పట్టణంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి కాలువలు, ప్రధాన అనుసంధాన రహదారులు , అంతర్గత సి.సి రోడ్లు మరియు నీటి సరఫరా వ్యవస్థ తదితర అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, బుధవారం జిల్లా కలెక్టర్ నిర్మాణ పనులను కొడంగల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ ఏ తిరుపతి రెడ్డితో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా కలెక్టర్ కోస్గి పట్టణంలోని సైన్స్ మ్యూజియం, డంపింగ్ యార్డ్, ప్రధాన అనుసంధాన రహదారులు, శంభుని గుడి ఆలయ ప్రాంతాలను సందర్శించారు. డంపింగ్ యార్డు ప్రహరీ చుట్టూ పొడవైన చెట్లు నాటాలని సూచించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఇప్పటి నుంచి తడి పొడి చెత్తతో పాటు శానిటరీ, మెడికల్ వేస్ట్ చెత్త నాలుగు రకాలుగా సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. డశీపింగ్ యార్డులో రెండు షెడ్డుల నిర్మాణం మూడు నెలల్లో పూర్తి అవుతుందని ప్రజారోగ్య శాఖ ఈ ఈ కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ శంభుని గుడి వద్ద జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. శంభుని ఆలయానికి సంబంధించిన భూములు కబ్జాలో ఉన్నాయని, సర్వే చేయించాలని కోస్గి మున్సిపల్ చైర్మెన్ నరేందర్ కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ సర్వే చేయించాలని తహసిల్దార్ బక్క శ్రీనివాస్ ను ఆదేశించారు.ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన కలెక్టర్‌కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు తిమ్మాయి పల్లి లో సాయిలు అనే లబ్ధిదారునికి చెందిన నూతన ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ ప్రియాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త ఇంటి గృహ ప్రవేశం చేసుకోవడంపై లబ్ధిదారుని అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్న కలెక్టర్ కుటుంబీకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ ఏ.తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగుల పల్లి నరేందర్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, హౌసింగ్ ఏ. ఈ, తదితరులు పాల్గొన్నారు.రేడియల్ రోడ్ సర్వే మ్యాప్‌కోస్గి నుంచి బుద్వేల్ వరకు చేపట్టబోయే రేడియల్ రోడ్ లో భాగంగా కోస్గి మండలంలోని నాచారం, తోగాపూర్ మార్గం నుంచి వెళ్ళే రేడియల్ రోడ్ మార్గాన్ని, రేడియల్ రోడ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీకోస్గి పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఈ సీ జీ, డిజిటల్ ఎక్స్ రే, ల్యాబ్, లేబర్ రూమ్ ను పరిశీలించారు. మక్తల్, కోస్గి పట్టణాలతో పాటు జిల్లా కేంద్రానికి అత్యాధునిక పరికరాలతో ( ఆక్సిజన్, వెంటిలేటర్ తో) కూడిన అంబులెన్స్ లు అవసరమని, వాటిని సీ. ఎస్.ఆర్ నిధులతో సమకూర్చే విషయంపై కలెక్టర్ , కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్ ఛార్జీ తిరుపతి రెడ్డి, జిల్లా ఆస్పత్రుల సమన్వయ కర్త తో చర్చించారు. చంద్ర వంచ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలనకోస్గి మండలంలోని చంద్ర వంచ గ్రామంలో గీతా మహేశ్వరి అనే లబ్ధిదారురాలు మీనన్ టెక్నాలజీ( షేర్ వాల్)తో నిర్మింప చేసిన ఇందిరమ్మ ఇంటిని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్ ఛార్జ్ ఏ.తిరుపతి రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. మీవన్ టెక్నాలజీ తో నిర్మించిన ఇల్లు ఇందిరమ్మ ఇంటి నిబంధనల ప్రకారమే ఉందా లేదా అని పీడీ శంకర్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నిబంధనల ప్రకారమే కొత్త టెక్నాలజీతో నిర్మించుకున్నారని, గ్రామంలో మిగతా ఇళ్ల నిర్మాణాలను ఇదే టెక్నాలజీలో చేపట్టేందుకు లబ్ధిదారులు ఆసక్తి కనబరుస్తున్నారని, కానీ రూ.5 లక్షల కంటే ఎక్కువ ఖర్చు అవుతుందని, అదనంగా డబ్బులు పెట్టుకునే పరిస్థితి లబ్ధిదారులతో లేదని, గ్రామ సర్పంచి విద్యావతి కలెక్టర్ కు తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం...ప్రజలకు ప్రాణ సంకటం

ఇళ్లపై ప్రమాదకరంగా విద్యుత్తు లైన్



నారాయణపేట జూన్ 17:మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణ సంకటంగా మారింది.పట్టణంలోని రెండవవార్డు రజక వాడలో కిష్టప్ప ఇంటి పక్కన ప్రమా దకరంగా విద్యుత్తు లైను ఉంది.ఈ కండక్టర్ లైను తొలగించి కేబుల్ ను వేయా లని గత ఐదు నెలలుగా అధికారుల చుట్టూ తిరిగిన కాంట్రాక్టర్ మీద అధికారు లు , అధికారుల మీద కాంట్రా క్టర్ చెబుతూ కాలయాపన చేస్తున్నారు. విషయాన్ని ఎలక్ట్రికల్ ఎస్సీ,డి ఈ, ఎ ఈ,లైన్మెన్ వరకు వసతి దృష్టికి తీసుకువెళ్లిన ప్రయో జనం లేకపోయింది. ఈ అధికారులు కాంట్రాక్టర్ తోనా మెటీరియల్ ఉన్నదనీ మేము ఏమీ చేయలేము అని కాంట్రాక్టర్ కనుకరిస్తేనే పని జరుగుతుంది అని అధికారులు చెప్పడం సిగ్గుచేటు. ప్రజల డబ్బులతో లక్షల్లో జీతాలు తీసుకుంటూ బాధ్యతారహితంగా అధికా రులు వ్యవహరించడం బాధాకరం.లక్షల్లో బడ్జెట్ వస్తున్న మెటీరియల్ పక్క దారి పట్టిస్తూ అవినీతి చేస్తున్న అధికారుల పైన విచారణ జరిపించాలని కోరుతున్నారు. బాధ్యతగల ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్ చెప్పు చేతుల్లోకి వెళ్ళటం విచారకరం. రేపు ఇక్కడ ఏదైనా ప్రమాదం జరుగుతే బాధ్యత అధికారు ల దా?కాంట్రాక్టర్ దా? అని ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే కండక్టర్ లైను తొలగించి కేబుల్ లైన్ వేయాలని కోరుతున్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో 3 ఫేస్ లైను ఏర్పా టు చేయాల్సి ఉండగా సింగి ల్ ఫేస్ లైనుఏర్పాటు మిగతా మెటీరియల్ బయట అమ్ముకుంటున్నారు. దీనిపై కూడా విచారణ చేయాలని మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ టప్ప కృష్ణ డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలు, ఈదురుగాలులపై ఎన్పీడీసీఎల్ 'హైపర్' యాక్షన్ ప్లాన్ : ఎస్‌ఈ వెల్లడి

:ఖమ్మం వర్షాకాలంలో ఈదురుగాలులు, భారీ వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అడ్వాన్స్‌డ్ యాక్షన్ ప్లాన్‌ను చేపట్టామని ఎన్పీడీసీఎల్ , ఖమ్మం... సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ .., ఇనుగుర్తి శ్రీనివాసాచారి.. తెలిపారు . సాంకేతిక టెక్నాలజీ సాయంతో విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు . 'హైపర్ ' సిక్స్–స్టెప్ ఫార్ములా విద్యుత్ అంతరాయాలను అధిగమించడానికి సంస్థ రూపొందించిన ఆరు అంచెల వ్యూహాత్మక క్రమం (సెక్యూన్స్ ) ఇలా ఉంది: 1. ఎ – హెడక్వార్టర్స్ ఙ రెస్పాన్సిబిలిటీ :కంట్రోల్ రూమ్ అలర్ట్.ప్రధాన కార్యాలయంలోని ప్రత్యేక సిబ్బందితో నిరంతర పర్యవేక్షణ, బాధ్యతల కేటాయింపు.2. ఏ – ఆరెంజ్మెంట్స్ అఫ్ మన్ పవర్ ఙ మెటీరియల్ :ముందస్తు సమీకరణ.సమస్యలు రాకముందే క్షేత్రస్థాయికి కావలసిన అదనపు సిబ్బందిని, అవసరమైన లైన్ మెటీరియల్స్‌ను సిద్ధంగా ఉంచడం.3. ఐ – ఇన్ఫర్మేషన్ కలెక్షన్ ఙ ప్రాంప్ట్ ఇంటిమేషన్ :వేగవంతమైన సమాచారం.ఎక్కడ విద్యుత్ నిలిచిపోయినా ఖచ్చితమైన సమాచారాన్ని వేగంగా సేకరించి, సంబంధిత టీమ్‌లకు చేరవేయడం.4 .పి – ప్లానింగ్ ఙ మొబైలిజషన్ :పటిష్ట వ్యూహం.సమాచారం అందిన వెంటనే సిబ్బందిని, సామాగ్రిని ఏ ప్రాంతానికి ఎంత అవసరమో ప్లాన్ చేసి తరలించడం.5 .ఈ – ఎగ్జిక్యూషన్ అఫ్ వర్క్ :యుద్ధప్రాతిపదికన పనులు.ఫీల్డ్‌లో పనులను అత్యంత వేగంగా, భద్రతా ప్రమాణాలతో పూర్తి చేయడం.6. ర్ – రిస్టోరేషన్ అఫ్ పవర్ సప్లై :ఫైనల్ రీస్టోరేషన్.నిర్దేశిత సమయం (టార్గెట్ టైమ్) లోపల వినియోగదారులకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం.స్మార్ట్ టెక్నాలజీ -- ఐ ఙ డ్రోన్ల అప్లికేషన్టెక్నాలజీ వాడకంలో ఎన్పీడీసీఎల్ మరో అడుగు ముందుకు వేస్తూ స్కాడా , గీస్ , ఓఎంఎస్ డేటా వ్యవస్థలను కృత్రిమ మేధ (ఐ ) తో అనుసంధానించింది.

దీని ద్వారా మూడు ప్రధాన ప్రయోజనాలు ఉన్నాయి.7-21 రోజుల ముందే అలర్ట్: ఫీడర్లలో భవిష్యత్తులో రాబోయే సాంకేతిక లోపాలను 1 నుండి 3 వారాల ముందే ఞా× గుర్తిస్తుంది.

**డిమాండ్ ఫోర్‌కాస్టింగ్:**

వాతావరణ మార్పుల బట్టి విద్యుత్ డిమాండ్ ఎలా ఉండబోతుందో ముందే ఊహించి సరఫరాను మేనేజ్ చేయవచ్చు.డ్రోన్ సర్వే: మనుషులు వెళ్లలేని అటవీ ప్రాంతాలు లేదా ఇరుకైన ప్రదేశాలలో లైన్ల పర్యవేక్షణ, నష్టాల గుర్తింపు కోసం డ్రోన్లను వాడుతున్నారు. జీపీఆర్ఎస్ (జీపీర్స్ ) ఎమర్జెన్సీ వెహికల్స్సమస్యల పరిష్కారానికి ప్రతి సర్కిల్‌లో ప్రత్యేక వాహనాలను రంగంలోకి దించారు.ఎమర్జెన్సీ రీస్టోర్ టీం (ఎర్ట్ ): ఈ ప్రత్యేక వాహనాల్లో మరమ్మతులకు అవసరమైన అన్ని రకాల సామాగ్రి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. వీటికి జీపీర్స్ ట్రాకింగ్ ఉండటం వల్ల, కంట్రోల్ రూమ్ నుండి లొకేషన్‌ను నేరుగా మ్యాప్ చేసి, సిబ్బందిని అతి తక్కువ సమయంలో స్పాట్‌కు పంపే వీలుంటుంది.ఈ సరికొత్త 'హైపర్' యాక్షన్ ప్లాన్ వల్ల వర్షాకాలంలో వినియోగదారులకు అంతరాయాలు చాలా వరకు తగ్గుతాయని ఎస్ఈ వ్యక్తం చేశారు.

# BAS పథకంలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా ప్రవేశాలు కల్పించాలి: పేరెంట్స్ కమిటీ



సిద్దిపేట,జూన్ 17: బెస్ట్ అవైలబుల్ స్కూల్ ( పథకం కింద కొండపాకలోని వేదా స్కూల్‌లో 5వ తరగతి కోసఈ ఎంపికైన విద్యార్థులకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 200 పైగా ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలలు వున్నా ఈ స్కీము అందులో లేదు అందువల్ల ఈ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశ అవకాశాలు కల్పించాలని పేరెంట్స్ కమిటీ జిల్లా డీఎస్సీడీఓకు వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఇన్ని పాఠశాలలు ఉన్నా ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అమలవుతున్న దీూూ పథకంలో ప్రస్తుతం ఒకే పాఠశాలలో ప్రవేశాల అవకాశం ఉండటం చాలా బాధాకరం అందువల్ల దూర ప్రాంతాల నుండి వస్తున్న అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో సుమారు 66 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం లభిస్తున్న నేపథ్యంలో మిగిలిన అర్హులైన విద్యార్థులకు అవకాశాలు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కావున సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాక తదితర ప్రాంతాల్లోని ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కూడా ప్రవేశాలు కల్పించి, ఎక్కువ మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ విషయాన్ని జిల్లా యంత్రాంగం సానుకూలంగా పరిశీలించి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు నిర్వహించి తమ హక్కులను సాధించుకుంటామని హెచ్చరించారు.

# ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర భగ్నం

నల్లగొండలో ఎన్టీఆర్ విగ్రహం దహనం కేసును ఛేదించిన జిల్లా పోలీసులు.

ఇద్దరు నిందితుల అరెస్ట్ -- కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం.

సీసీటీవీ ఆధారాలతో నిందితులను గుర్తించిన నల్లగొండ పోలీసులు..

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.నల్లగొండ పట్టణంలో జూన్ 6వ తేదీ తెల్లవారుజామున చోటుచేసుకున్న ఎన్టీఆర్ విగ్రహం దహనం ఘటనను నల్లగొండ టూ టౌన్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి సామాజిక ఉద్రిక్తతలను సృష్టించాలనే ఉద్దేశంతో ఈ ఘటనకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఎన్.జి. కళాశాల సమీపంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి తగులబెట్టిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై మున్సిపల్ 48వ వార్డు అధికారి బుజనూరి స్వప్న ఫిర్యాదు మేరకు నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీఎస్పీ కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. నల్లగొండ సీసీఎస్, టూ టౌన్ పోలీసుల సంయుక్త బృందాలు సంఘటన స్థలం పరిసర ప్రాంతాల్లోని వందలాది గంటల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించాయి. అనుమానాస్పద వాహనాల కదలికలు, సాంకేతిక ఆధారాలు, ప్రయాణ వివరాలను విశ్లేషిస్తూ నిందితుల జాడను కనుగొన్నారు.ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను లక్ష్యంగా చేసుకుని వాటిని ధ్వంసం చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కుట్రలో భాగంగా మొదట నల్లగొండలోని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంపిక చేసుకుని, సంఘటనకు ముందు అక్కడి పరిస్థితులను పరిశీలించి, దాడికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసినట్లు దర్యాప్తులో బయటపడింది.జూన్ 6వ తేదీ తెల్లవారుజామున సుమారు 3:45 గంటల సమయంలో నిందితులు పాలకురి అశోక్ కుమార్ గౌడ్‌కు చెందిన బలెనో కారు నంబర్ ఞా-07-ఞు-2430లో నల్లగొండకు చేరుకున్నారు. ముందస్తుగా తెచ్చుకున్న రెండు పాత బెడ్‌షీట్లను ఎన్టీఆర్ విగ్రహంపై కప్పి, ఒక లీటర్ పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటన ద్వారా ప్రజల్లో ఆగ్రహం, ఆందోళన రేకెత్తించి ప్రజల మధ్య ఉద్రిక్త పరిస్థితులు సృష్టించాలనే కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసులో నిందితులైన పాలకురి అశోక్ కుమార్ గౌడ్ (45), ప్రైవేట్ లెక్చరర్, చైతన్యపురి, హైదరాబాద్ , .... ఎలుకంటి ప్రణీత్ (23), ప్రైవేట్ ఉద్యోగి, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లాలను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన బలెనో కారు మరియు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డిజిటల్ ఆధారాలను సైతం పోలీసులు విశ్లేషిస్తున్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం,శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. సామాజిక శాంతి, సామరస్యాలను దెబ్బతీసే కుట్రలను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసిన డీఎస్పీ కె. శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ ఎస్. రాఘవరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు డి. చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ డి. సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, సీసీఎస్ సిబ్బంది పుష్పగిరి, శివరాజు, సాయి, నరేశ్, నాగార్జున, కమల్, టూ టౌన్ సిబ్బంది బాలకోటి, షకీల్, శంకర్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# 'లంద' నవల రచయిత డా. పొన్నాల బాలన్న మహారాజ్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు డా. సదత్ అలీకి సన్మానం



సిద్దిపేట,జూన్ 16: మాదిగ జాగృతి సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డా. పొన్నాల బాలన్న మహారాజ్ గారిని ఘనంగా సన్మానించారు.సిద్దిపేట జిల్లాకు చెందిన డా. పొన్నాల బాలన్న మహారాజ్ రచించిన "లంద" నవల ఈ నెల 14న హైదరాబాద్‌లో ఆవిష్కరించబడిన సందర్భంగా, ఆయన సాహిత్య సేవలను గుర్తిస్తూ జిల్లా కమిటీ తరపున మహనీయుల చిత్రపటాన్ని బహుకరించి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, డా. పొన్నాల బాలన్న మహారాజ్ తన రచనల ద్వారా మాదిగ సాహిత్యానికి, సామాజిక న్యాయ భావజాలానికి విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. "లంద నుంచి నలంద వరకు" అనే స్ఫూర్తిదాయక సందేశాన్ని ఈ నవల ద్వారా సమాజానికి అందించారని పేర్కొన్నారు.అదే కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత డా. సదత్ అలీ గారిని కూడా మాదిగ జాగృతి సంఘం (వీజీూ), జంబూద్వీప జన జాగృతి సిద్దిపేట జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజన్ మహారాజ్, భాస్కర్ మహారాజ్, ప్రవీణ్ రాజ్ మహారాజ్, మల్లికార్జున్ మహారాజ్, దేవయ్య మహారాజ్, మహేష్ మహారాజ్, బాబు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ వంద శాతం చేపట్టాలి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్- 17:అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల 25 నుండి ప్రారంభం కానుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి ఏజెంట్ ల నియామకం చేయాలని, ఇంకనూ నియామకం చేయని రాజకీయ పార్టీలు వెంటనే ప్రక్రియ పూర్తి చేసి, జాబితా సమర్పించాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులతో, బూత్ స్థాయి ఏజెంట్ లు ఇంటింటి ఎన్యుమరేషన్ లో పాల్గొనాలన్నారు. ఇంకనూ మ్యాపింగ్ కాని వారి నుండి 11 రకాల ధృవీకరణలో ఏది ఉన్న సేకరించి బూత్ స్థాయి అధికారికి అందజేయాలన్నారు. 1987 కంటే ముందు పుట్టిన వారు స్వంతంగా, 1987 నుండి 2004 మధ్యలో పుట్టిన వారు స్వంతం తో పాటు తల్లిదండ్రుల్లో ఒకరి, 2004 తర్వాత పుట్టిన వారు స్వంతంతో పాటు తల్లిదండ్రులు, తల్లిదండ్రులు లేకపోతే తాత/నానమ్మ ల ధృవీకరణలు ఆధార్ తో పాటు సమర్పించాల్సి ఉంటుందన్నారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ లు జూన్ 25 నుండి ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలు రెండు కాపీలు నింపి, ఒకటి ఓటరుకు, ఒకటి బూత్ స్థాయి అధికారుల వద్ద ఉంచుకోవాలన్నారు. మ్యాపింగ్ అయిన వారు ఎటువంటి డాక్యుమెంట్స్ సమర్పించాల్సిన అవసరం లేదని, మ్యాపింగ్ కానివారు 11 రకాల ధృవీకరణలలో ఏదో ఒకటి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని, ఇందుకై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎంఏ. రాజు, డిటి అన్సారీ, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బి. శ్యామ్ సుందర్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు లింగనబోయిన సతీష్ బాబు, బి. జసవంత్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నరేందర్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, వై. రవి కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ చొరవతో గోవిందుతండా చిరకాల రోడ్డు సమస్య పరిష్కారం

సర్పంచ్ అజ్మీరా ఉమారాణి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : జూన్ 17 : మండలంలోని గోవిందు తండ గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన మాదారం సర్పంచ్ ఉమారాణి నరేష్. ఎన్నో ఏండ్లుగా గోవిందుతండా గ్రామంలో ప్రధాన రహదారికీ ట్యాంక్ లైన్ రహదారికీ వెళ్లాలంటే గ్రామ ప్రజలు ఇండ్ల మధ్యనుండి చెత్త చెదారం, ముండ్ల పొదల మధ్యనుండి వేలేపరిస్థితి నెలకొంది. ప్రజల ఇబ్బంది నీ గ్రహించిన సర్పంచ్ అజ్మీరా ఉమారాణి నరేష్ గ్రామ ప్రజలనుండి రహదారికీ దాతల సహాయాన్ని ప్రజలకొరకు అర్జించి రహదారి నిర్మాణం కొరకు 3 నెలలక్రితమే గ్రావెల్ తొలించి రహదారి నిర్మించడం జరిగింది. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో , మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ యూవజన నాయకుడు అజ్మీరా నరేష్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ తో గోవిందుతండా గ్రామంలో చిరకాల సమస్య గా ఉన్న రహదారి నిర్మాణం కై నూతనంగా సీ సీ రోడ్డు కు శంకుస్థాపన చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలు మంగ , వార్డ్ నెంబర్ సౌందర్య నాగేష్ , గ్రామ యువ నాయకుడు బానోత్ కోటి , కామ్రేడ్ భాదవత్ వీరన్న , జర్పల తులిస్య, బానోత్ కళ్యాణ్ , బర్మవత్ వీరన్న , కిలారి వెంకటేశ్వర్లు , గ్రామ యువ నాయకులు బర్మవత్ వీరు , వాంకుడోత్ వీరన్న , తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు వరం యూరియా యాప్!

సాంకేతికతతోనే వ్యవసాయం: ఏడీఏ పి. రవికుమార్



?అశ్వారావుపేట రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అశ్వారావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) పి. రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం అశ్వారావుపేట మండలంలోని ఆనంతారం క్లస్టర్ పరిధిలో గల రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఏడీఏ రవికుమార్ మాట్లాడుతూ రైతులు యూరియా యాప్‌ను ఎలా వినియోగించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. యాప్ ద్వారా లభించే సేవలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ?సదస్సులో పాల్గొన్న నాబార్డ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతుల ద్వారా పంటల సాగు చేపట్టడం వల్ల భూసారం పెరగడమే కాకుండా, పెట్టుబడి ఖర్చులు తగ్గి నాణ్యమైన దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. ?మండల వ్యవసాయ అధికారి (ఏఓ) పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాటి వల్ల వ్యవసాయంపై పడే ప్రభావం, రైతులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇలాంటి వాతావరణ పరిస్థితుల్లో సన్న రకాల వరి సాగు చేపట్టడం వల్ల వచ్చే లాభాలను రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ?మండల వ్యాప్తంగా ప్రస్తుతం 4,068 బస్తాల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు.నారాయణపురం పీఏసీఎస్ 2,438 బస్తాలు, అశ్వారావుపేట పీఏసీఎస్ 344 బస్తాలు, ?ప్రైవేట్ డీలర్ల వద్ద 1,294 బస్తాలు ఉన్నాయన్నారు. అర్హులైన రైతులందరూ యూరియాను బుక్ చేసుకోవచ్చని, పట్టాదారు పాసుబుక్ లేని రైతులు పహాణీ (అడంగల్) పత్రాల ద్వారా స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల వద్ద పేరు నమోదు చేసుకోవాలని, ఆ తర్వాత తమ మొబైల్ నెంబర్ ద్వారా యాప్‌లో యూరియా బుక్ చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ?ఈ అవగాహన కార్యక్రమంలో ఏడీఏ పి. రవికుమార్, ఏఓ పి. శ్రీనివాసరావు, నాబార్డ్ ప్రతినిధి వెంకటేశ్వర్లుతో పాటు స్థానిక గ్రామ సర్పంచ్ అనూష దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు షకీరా భాను, సతీష్, రవీంద్రరావు, సూరిబాబు మరియు క్లస్టర్ పరిధిలోని పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సెస్‌ల లక్ష్యం నీరుగారుతోందా?



కేంద్రం సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ శ్లాబులను అమలు చేస్తున్న నేపథ్యంలో సెస్‌లను సవ్యంగా ఉపయోగించుకోవడం పట్ల ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సెస్‌లు.. నిర్దిష్ట ప్రయోజనాల కోసం ప్రభుత్వం విధించే అదనపు పన్నులు. అయితే వీటి వినియోగంపై పారదర్శకత చాలా కాలంగా చర్చకు దారితీస్తోంది. విద్య, ఆరోగ్యం లేదా మౌలిక సదుపాయాలు వంటి ప్రజా సంక్షేమం కోసం నిధులకు ఉద్దేశించినవే ఈ సెస్‌లు. చాలా సేవలపై ప్రభుత్వం విధిస్తున్న సెస్‌లు వాటికి ఉద్దేశించిన ప్రయోజనాన్ని అందించడంలో విఫలమవుతున్నాయనే వాదనలున్నాయి.

### రాష్ట్రాలను పక్కదారి పట్టించే సాధనంగా..

ఇతర పన్నుల మాదిరిగా కాకుండా, ఆదాయశాఖ నియమాల ప్రకారం.. సెస్‌లు, సర్‌ఛార్జీలు రాష్ట్రాలతో పంచుకునేందుకు వీలుండదు. వీటిపై పూర్తి అధికారం కేంద్రానిదే. వాస్తవానికి దశాబ్దాల నుంచి సెస్‌లు వివిధ విభాగాల్లో పెరుగుతూ వస్తున్నాయి. 2018 అధ్యయనం ప్రకారం.. 1944 నుంచి 44 విభిన్న సెస్‌లను గుర్తించారు. 2017లో జీఎస్టీని ప్రారంభించినప్పుడు 26 సెస్‌లను రద్దు చేసి, ఉన్నవాటిలో కొన్నింటి రేట్లను పెంచారు. ఈ సెస్‌ల్లో రాష్ట్రాల ఆదాయ లోటును భర్తీ చేయడానికి సిన్ గూడ్స్, లగ్జరీ వస్తువులపై వసూలు చేసే పరిహార సెస్ (జీసీసీ) ఒక్కదాన్ని మాత్రమే రాష్ట్రాలతో పంచుకుంటున్నారు.

### పర్యవేక్షణ కరవు..

రాజ్యాంగంలోని ఆర్టికల్ 270, 271 సెస్‌లను ప్రస్తావించినప్పటికీ వాటి వినియోగం అస్పష్టంగా ఉంది. సెస్‌ల నుంచి సమకూరే నిధులు కన్సాలిడేటెడ్ ఫండ్‌కు కాకుండా పబ్లిక్ అకౌంట్ ఆఫ్ ఇండియాకు వెళు_తున్నాయి. ఈ యంత్రాంగం ద్వారా సెస్ నిధులను ఆయా విభాగాలు, విద్య, వైద్య?, ఇతర మౌలిక సదపాయాలు సృష్టించేందుకు కేటాయించాలి. కానీ బడ్జెట్ పరిశీలనలో వీటి ఊసే ఎత్తడం లేదనే వాదనలున్నాయి.

### ఆడిట్ చేయకపోతే అంతే సంగతులు..


కన్సాలిడేటెడ్ ఫండ్ కేటాయింపులతోపాటు పబ్లిక్ అకౌంట్ ఫండ్స్‌పై కఠినమైన పర్యవేక్షణ ఉండదనే అభిప్రాయాలున్నాయి. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) ఆడిట్ చేయకపోతే వీటిపై అసలు రివ్యూనే చేయరని కొందరు భావిస్తున్నారు. ఇటీవల కాగ్ నివేదిక ఈ సమస్యను హైలైట్ చేసింది. 2024 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం సెస్‌లు, సర్‌ఛార్జీల నుంచి రూ.4.88 లక్షల కోట్లు సేకరించింది. ఇది స్థూల పన్ను ఆదాయంలో 14 శాతంగా ఉంది. అయితే ఇందులో రూ.3.57 లక్షల కోట్లు సెస్ ద్వారానే సమకూరింది. అయినప్పటికీ ఈ నిధులను నిబంధనల ప్రకారం ఉద్దేశించిన ప్రయోజనాల కోసం ఉపయోగించారా.. లేదా.. అనే దానిపై పారదర్శకత లోపించిందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. చమురుపై విధిస్తోన్న సెస్ ద్వారా 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2.95 లక్షల కోట్లు సమకూరింది. అందులో కేవలం రూ.902 కోట్లు మాత్రమే చమురు పరిశ్రమ అభివృద్ధి నిధి కు బదిలీ చేశారు.




# మార్స్‌పై గతంలో జీవం!

## మరింత బలమైన ఆధారాలను గుర్తించిన నాసా రోవర్

కేప్ కనావెరల్(యూఎస్): అంగారకునిపై కోట్ల సంవత్సరాల క్రితం జీవం మనుగడ ఉండేదన్న వాదనలకు మరింత బలం చేకూరేలా అక్కడి నాసా 'పర్సివరెన్స్'రోవర్ ఒక శిలాజం ఆనవాళ్లను గుర్తించింది. వందల కోట్ల సంవత్సరాల క్రితం ప్రవహించి ఎండిపోయిన ఒక నది ఒడ్డున ఉన్న ఒక శిలపై ప్రత్యేకమైన గుర్తులను పర్సివరెన్స్ రోవర్ కనిపెట్టింది. భూమి మీద మాత్రమే కనిపించే కొన్ని ప్రత్యేక మూలకాల రసాయన, భౌతిక చర్యల కలయికగా ఏర్పడే 'లెపర్డ్‌స్పాట్స్' ను అక్కడ గుర్తించారు. ఆ గుర్తుల్లో అధిక ఇనుప ధాతువు జాడలున్నాయి. నీటి పీల్చుకున్న ఐరన్ ఫాస్ఫేట్(వివియనైట్), గ్రెగైట్(ఐరన్ సల్ఫైడ్)లను దానిపై కనిపెట్టారు. శిథిలమైన కర్బన పదార్థాల్లో వివియనైట్ ఉంటుంది. అలాగే చిన్నపాటి జీవులు సైతం గ్రెగైట్‌ను ఉత్పత్తిచేస్తాయి. ఈ లెక్కన ప్రాచీన జీవికి సంబంధించిన జాడగా ఈ 'లెపర్ట్ స్పాట్'ను భావించవచ్చని నాసా తాత్కాలిక అడ్మినిస్ట్రేటర్ సీన్ డఫీ వ్యాఖ్యానించారు.




# కంపెనీల్లో జెన్‌ఏఐ నిపుణుల కొరత..

- ప్రతి పదిమందిలో ఒక్కరికే అర్హతలు
- ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ఏజెంట్ డిజైన్ నైపుణ్యాలకు డిమాండ్
- సీనియర్లకు రూ. 60 లక్షల వరకు ప్యాకేజీలు
- టీమ్‌లీజ్ డిజిటల్ సర్వే

న్యూఢిల్లీ: దేశీయంగా కృత్రిమ మేధ (ఏఐ) మార్కెట్ చాలా వేగంగా వృద్ధి చెందుతోంది. 2025లో 28.8 బిలియన్ డాలర్లకు చేరుతుందనే అంచనాలు నెలకొన్నాయి. కానీ నిపుణల కొరతే పరిశ్రమకు ప్రధాన సమస్యగా మారింది. పది జెన్‌ఏఐ ఉద్యోగాలుంటే నైపుణ్యాలున్న అభ్యర్థులు ఒక్కరే ఉంటున్నారు. టీమ్‌లీజ్ డిజిటల్ రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం నిర్దిష్ట ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ఎల్ఎల్ఎం సేఫ్టీ..ట్యూనింగ్, ఏఐ ఆర్కెస్ట్రేషన్, ఏజెంట్ డిజైన్, సిమ్యులేషన్ గవర్నెన్స్, ఏఐ కాంప్లయెన్స్, రిస్క్ ఆపరేషన్స్‌లాంటి ఏఐ నైపుణ్యాలకు అత్యధిక డిమాండ్ ఉంటోంది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు.. జనరేటివ్ ఏఐ ఇంజినీరింగ్, మెషిన్‌లెర్నింగ్ ఆపరేషన్స్‌లాంటి విభాగాల్లో కొత్త ప్రమాణాలు నెలకొల్పుతున్నాయి. సీనియర్లకు ఏటా రూ. 58-60 లక్షల వరకు ప్యాకేజీలు ఉంటున్నాయి.

### నివేదికలోని మరిన్ని విశేషాలు..

డిజిటల్ ఎకానమీలో ఏఐ, క్లౌడ్ ఉద్యోగాలకు డిమాండ్ భారీగా ఉంది. దానికి తగ్గట్లుగా నైపుణ్యాలున్న అభ్యర్థులు లభించక, తీవ్ర కొరత నెలకొంది. దీంతో తగిన అర్హతలున్న వారికి కంపెనీలు భారీ వేతనాలిస్తున్నాయి. జీసీసీల్లో సైబర్‌సెక్యూరిటీ, డేటా ఇంజినీరింగ్ ఉద్యోగుల వేతనాలు 2025-2027 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో వార్షికంగా వరుసగా రూ. 28 లక్షల నుంచి రూ. 33.5 లక్షలకు, రూ. 23 లక్షల నుంచి రూ. 27 లక్షలకు పెరగనున్నాయి. నాన్-టెక్ రంగాల్లోని టెక్ ఉద్యోగాలకు సంబంధించి ఐటీ సపోర్ట్, సంప్రదాయ తరహా సిస్టమ్స్ మెయింటెనెన్స్ విభాగాల్లో వేతనాలు వార్షికంగా రూ. 12 లక్షల స్థాయిలోనే స్థిరపడిపోయి ఉన్నాయి. పరిశ్రమ క్లౌడ్ నేటివ్, ఔట్‌సోర్స్‌డ్ సర్వీస్ మోడల్స్ వైపు మళు_తుండటాన్ని ఇది సూచిస్తోంది. ఏఐ మార్కెట్ ప్రస్తుతం హైపర్-గ్రోత్ దశలోకి అడుగుపెడుతోంది. ఏటా 45 శాతం వృద్ధితో 2025లో 28.8 బిలియన్ డాలర్లకు చేరుతుందనే అంచనాలు ఉన్నాయి. అయితే, ప్రతిభావంతుల కొరత తీవ్రంగా ఉంటోంది. ప్రతి పది జెన్‌ఏఐ ఉద్యోగాలకు అన్ని అర్హతలు కలిగిన ఇంజినీరు ఒకే ఒక్కరు ఉంటున్నారు. 2026 నాటికి ఏఐ టాలెంట్ అంతరాలు 53 శాతానికి పెరగనుంది. అలాగే క్లౌడ్ కంప్యూటింగ్‌లో డిమాండ్-సరఫరా మధ్య అంతరం 55-60 శాతానికి పెరగనుంది. ఉద్యోగులకు కొత్త నైపుణ్యాల్లో పెద్ద స్థాయిలో శిక్షణను కల్పించకుంటే, కంపెనీల వృద్ధి ఆకాంక్షలు నెరవేరని పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఏఐ వినియోగమనేది జాబ్ మార్కెట్ల రూపురేఖలను గణనీయంగా మార్చేయనుంది. గ్లోబల్ విధులు నిర్వహించే 40 శాతం వరకు ఉద్యోగులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఐటీ సర్వీసులు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్‌లాంటి రంగాల్లో ఇది మరింత ఎక్కువగా ఉంటుంది. అందుకే కంపెనీలు ఏఐ%-%ఫస్ట్ లెర్నింగ్ మోడల్స్, డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నాయి. భారత డిజిటల్ ఎకానమీలో ఉద్యోగాలు, నైపుణ్యాల్లో మార్పులకు ఇంజిన్లుగా వ్యవహరిస్తున్న జీసీసీలు, ఉద్యోగాల కల్పనకు సారథ్యం వహిస్తున్నాయి. 2025లో 22-25 శాతం మేర ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ విభాగాల్లో అత్యధికంగా కొలువులు ఉండనున్నాయి. 2027లో అందుబాటులోకి రాబోయే 47 లక్షల కొత్త టెక్ ఉద్యోగాల్లో గణనీయ సంఖ్యలో కొలువులను (12 లక్షలు) జీసీసీలే కల్పించనున్నాయి. ప్రధానంగా జెన్‌ఏఐ, ఇంజినీరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాల్లో ఈ ఉద్యోగాలు ఉంటాయి. జీసీసీలు మెట్రో పరిధిని దాటి విస్తరిస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో 1,30,000-1,40,000 మంది తాజా గ్రాడ్యుయేట్లను రిక్రూట్ చేసుకోనున్నాయి. వీరిలో ఎక్కువ శాతం హైరింగ్ ద్వితీయ, తృతీయ శ్రేణి ఇంజినీరింగ్ క్యాంపస్‌లలో ఉండొచ్చు. వైవిధ్యానికి కూడా ప్రాధాన్యం పెరుగుతోంది. ఇప్పుడు టాప్ 20 జీసీసీల్లో 40 శాతం మంది సిబ్బంది మహిళలే ఉంటున్నారు. పరిశ్రమ సగటు కన్నా ఇది 1.5 రెట్లు అధికం. 2027 నాటికి భారత్‌లో 2,100 పైగా జీసీసీలు ఉంటాయి. వీటిలో 30 లక్షల మంది పైగా ఉంటారు.



# ఏఐకి మహిళా టెకీల జై..



## మెరుగైన అవకాశాలు కల్పిస్తుందని భరోసా


## నైపుణ్యాల్లో శిక్షణపై మరింతగా దృష్టి

## అప్నాడాట్‌కో నివేదిక

ముంబై: మెరుగైన అవకాశాలను దక్కించుకునేందుకు కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగపడుతుందని టెక్నాలజీ రంగంలో అత్యధిక శాతం మహిళలు విశ్వసిస్తున్నారు. జాబ్స్, కెరియర్ ప్లాట్‌ఫాం అప్నా డాట్‌కో నిర్వహించిన సర్వేలో 78 శాతం మంది ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు. దీని ప్రకారం మహిళా టెకీలు ఏఐ ఆధారిత కెరియర్ల కోసం సన్నద్ధమవుతున్నారు. 58 శాతం మంది ఇప్పటికే ఉద్యోగాల్లో భాగంగానో లేదా ఏదైనా ప్రోగ్రాంలలో చేరడం ద్వారానో లేక స్వయంగానో ఏఐ/ఎంఎల్ నైపుణ్యాల్లో శిక్షణ పొందుతున్నారు. 24 శాతం మంది త్వరలోనే శిక్షణ పొందే యోచనలో ఉన్నారు. టెక్నాలజీ రంగంలో పని చేస్తున్న 11,300 మంది మహిళలు ఈ సర్వేలో పాల్గొన్నారు. ఇందులో అత్యధిక భాగం మహిళలు జెన్ జెడ్ విభాగానికి (పాతికేళ్ల లోపు వారు) చెందినవారే. వీరిలో 60 శాతం మంది ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు చెందిన వారు కాగా, మూడింట రెండొంతుల మంది సాధారణ కాలేజీల్లో చదివినవారే.

### ఏఐ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌కి డిమాండ్..

సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు సగం మంది ఏఐ సాఫ్ట్‌వేర్ డెవలపర్లు కావాలనుకుంటున్నారు. అలాగే 19 శాతం మంది డేటా సైన్స్.. మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), 14 శాతం మంది ప్రోడక్ట్ మేనేజ్‌మెంట్, 10 శాతం మంది రీసెర్చ్ ఉద్యోగాలపై దృష్టి పెడుతున్నారు. దీన్ని బట్టి చూస్తే ఏఐని ఏదో ఆషామాషీ ట్రెండ్‌గా కాకుండా సమాన అవకాశాలను కల్పించే దోహదకారిగా మహిళా టెకీలు భావిస్తున్నట్లు తెలుస్తోందని అప్నాడాట్కో వ్యవస్థాపకుడు నిర్మిత్ పారిఖ్ తెలిపారు. మరోవైపు, ఇప్పుడు పేరొందిన కాలేజీ నుంచి పట్టా పొందడం కన్నా ఏఐలో నైపుణ్యాలే చాలా ముఖ్యమని మూడింట రెండొంతుల టెకీలు భావిస్తున్నారు. జెన్ జెడ్ అమ్మాయిల్లో (22-25 ఏళ్ల వయస్సున్న వారిలో 62 శాతం మంది), ద్వితీయ-తృతీయ శ్రేణి పట్టణాల్లోని మహిళల్లో (74 శాతం మంది) ఈ భావన అత్యధికంగా ఉంది. మెట్రోల్లో ఇది 66 శాతం మందిలో ఉంది. ఏఐని అందిపుచ్చుకోవడంలో ఎదురవుతున్న సవాళ్ల విషయానికొస్తే.. నాణ్యమైన అవకాశాలు అందుబాటులో ఉండటం లేదని 42 శాతం మంది, బలమైన మెంటార్‌షిప్ లేదని 27 శాతం, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఆప్షన్లు అవసరమని 19 శాతం మంది తెలిపారు.



# దక్షిణాదిన తొలి 'హంటర్‌హుడ్' ఫెస్టివల్!

## చెన్నైలో నిర్వహించిన రాయల్ ఎన్‌ఫీల్డ్

## ఆకట్టుకున్న హంటర్ 350 గ్రాఫైట్ గ్రే వేరియంట్

## కుర్రకారు కేరింతలతో డీజే, లోకల్ ర్యాప్ స్టార్స్ సందడి

## స్కేట్‌బోర్డింగ్, స్ట్రీట్ ఆర్టిస్ట్‌ల హల్‌చల్



దుగ్గు దుగ్గు బండిపై 'బుల్లెట్'లా దూసుకెళ్తున్న కుర్రకారు స్ట్రీట్ కల్చర్‌లోనూ దుమ్మురేపుతున్నారు. అందుకే, బుల్లెట్ బండి అంటే ఠక్కున గుర్తొచ్చే రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇప్పుడు ఈ లోకల్ ఆర్టిస్టులకు దన్నుగా నిలుస్తోంది. అర్బన్ రైడర్ల కోసం ప్రత్యేకంగా మలిచిన 'హంటర్ 350' బైక్ స్ఫూర్తితో 'హంటర్‌హుడ్' వేడుకలకు తెరతీసింది. దక్షిణాదిన ఈ తొలి ఫెస్టివల్‌ను తాజాగా చెన్నైలో నిర్వహించింది. బెంగళూరుకు చెందిన ప్రముఖ డీజే బెంకీ బేకు... క్రేజీ రీమిక్స్‌లతో ఈవెంట్‌ను ఆరంభించారు. స్ట్రీట్ ఆర్టిస్ట్‌లు వేసిన బైకింగ్ పెయింటింగ్‌లు అబ్బురపరిచాయి. మరోపక్క, స్కేట్‌బోర్డింగ్ మ్యూజిక్ కలగలిపి సాగిన ఈవెంట్ మరో హైలైట్. స్థానిక తీన్మార్ డప్పుల దరువుకు సింగర్లు పాడిన లోకల్ పాటలు వేరే లెవెల్. లోకల్ హిప్‌హాప్ సింగర్స్ ఇక్కీ బెర్రీ, అసల్ కోలార్, ఆరీవు తదితరుల తమిళం, ఇంగ్లీష్ ర్యాప్ సాంగ్స్‌తో ఇక్కడి ఐలాండ్ గ్రౌండ్ మొత్తం దద్దరిల్లింది. ఇక డ్యాన్సర్లు కూడా బీట్‌కు అనుగుణంగా క్రేజీ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. విభిన్న ఆర్టిస్టులు ఈవెంట్ ఆసాంతం స్ట్రీట్ కల్చర్ వైబ్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.

### ఏప్రిల్‌లో తొలిసారి...

ఈ ఏడాది ఏప్రిల్‌లో తొలిసారిగా రాయల్ ఎన్‌ఫీల్డ్ 'హంటర్‌హుడ్' ఫెస్టివల్‌ను ఒకేసారి ఢిల్లీ, ముంబై నగరాల్లో నిర్వహించింది. ఈ సందర్భంగా 'హంటర్ 350' 2025 ఎడిషన్‌ను రియో వైట్, టోక్యో బ్లాక్, లండన్ రెడ్ తదితర రంగుల వేరియంట్లలో ఆవిష్కరించింది. ఆధునిక రెట్రో లైఫ్‌స్టయిల్ కోరుకునే నవతరం యువతను ఆకట్టుకునేలా స్టయిల్, వినోదం, దూకుడును కలగలిపి హంటర్ 350 బైక్‌ను మలిచామని రాయల్ ఎన్‌ఫీల్డ్ చెబుతోంది. మరోపక్క, హిప్‌హాప్, ర్యాప్, స్ట్రీట్ డ్యాన్స్, స్కేట్‌బోర్డింగ్‌లలో లోకల్ టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ... స్ట్రీట్ కల్చర్‌కు దన్నుగా నిలవడమే 'హంటర్‌హుడ్' ఫెస్టివల్ ప్రధాన లక్ష్యంగా పేర్కొంది. క్రమంగా మరిన్ని నగరాల్లోనూ ఈ వేడుకలను నిర్వహించే ప్రణాళికల్లో కంపెనీ ఉంది.


### గ్రాఫైట్ గ్రే.. సూపర్బ్

హంటర్ 350లో కొత్తగా ప్రవేశపెట్టిన గ్రాఫైట్ గ్రే వేరియంట్‌ను చెన్నై హంటర్‌హుడ్ ఫెస్టివల్‌లో ఎన్‌ఫీల్డ్ ప్రత్యేకంగా ప్రదర్శించింది. ఇప్పటికే యూత్‌కు బాగా కనెక్ట్ అవుతున్న హంటర్ బైక్.. ఈ సరికొత్త షేడ్‌తో మరింత ఆకట్టుకుంటోంది. బైకింగ్ యాక్సెసరీలు, లైఫ్‌స్టయిల్ గేర్‌తో పాటు ట్రెండింగ్‌లో ఉన్న స్ట్రీట్ వేర్ ఉత్పత్తులను కూడా ఈ సందర్భంగా వివిధ బ్రాండ్‌లు తమ స్టాల్స్‌లో ప్రదర్శించాయి. కాగా, 350సీసీ లోపు బైక్‌లపై జీఎస్టీ రేటును ఇప్పుడున్న 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన నేపథ్యంలో (ఈ నెల 22 నుంచి అమలు) ఎన్‌ఫీల్డ్ హంటర్‌పై గరిష్ఠంగా రూ.22,000 తగ్గింపును ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రిలయన్స్ ఇంటెలిజెన్స్ షురూ

## సొంత అనుబంధ సంస్థగా ఏర్పాటు

## రిలయన్స్ ఇండస్ట్రీస్ తాజాగా వెల్లడి



న్యూఢిల్లీ: రిలయన్స్ ఇంటెలిజెన్స్ పేరుతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సేవల కంపెనీకి తెరతీసినట్లు డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ తాజాగా వెల్లడించింది. పూర్తి అనుబంధ కంపెనీగా ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఇందుకు కార్పొరేట్ వ్యవహారాల శాఖ నుంచి సర్టిఫికెట్‌ను పొందినట్లు తెలియజేసింది. గత నెలలో నిర్వహించిన వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) లో కొత్తగా ఏఐ కంపెనీని ఏర్పాటు చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ వాటాదారులకు వెల్లడించిన సంగతి తెలిసిందే. తద్వారా భారీస్థాయి ఏఐ మౌలిక సదుపాయాలకు తెరతీయనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్లోబల్ టెక్ దిగ్గజాలు మెటా, గూగుల్‌తో కొత్త భాగస్వామ్యాలను సైతం ప్రకటించారు.గిగావాట్ సామర్థ్యంతో రిలయన్స్ ఇంటెలిజెన్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్ఐఎల్ ఇప్పటికే వెల్లడించింది. గ్రీన్ ఎనర్జీ మద్దతుతో ఏఐ-రెడీడేటాసెంటర్లతో నెలకొల్పుతున్నట్లు తెలియ జేసింది. దశాబ్దంక్రితం రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు డిజిటల్ సర్వీసులు గ్రోత్ ఇంజిన్‌గా నిలవగా.. ఇకపై ఏఐతో మరింత పురోభివృద్ధిని అందుకో నున్నట్లు ఏజీఎంలో ముకేశ్ పేర్కొన్నారు.

# చంద్రుని పుట్టుక కోసం..




భూగోళం పుట్టుక కోసం రాలిన సురగోళాలెన్నో అంటూ అత్యంత కవితాత్మకంగా పలవరించాడు దాశరథి. చంద్రుని పుట్టుక కోసం నిజంగానే ఓ భారీ సురగోళం రాలి కనుమరుగైందట! అవున్నిజమే. భూమికి ఏకైక ఉపగ్రహమైన చందమామ ఆవిర్భావానికి సంబంధించిన అత్యంత ఆసక్తికరమైన అంశాన్ని తాజా అధ్యయనం ఒకటి వెలుగులోకి తెచ్చింది. చాలాకాలం క్రితం, అంటే ఏకంగా 450 కోట్ల ఏళ్ల నాడు మన సౌరకుటుంబంలో అటూఇటుగా అంగారకుని సైజుతో కూడిన థియా అనే భారీ గ్రహం కూడా ఉండేదట. ఆ లెక్కన పరిమాణంలో దాన్ని భూమికి అక్క వంటిదన్నమాట! అది కాస్తా (తొలి)నాటి భూమితో ఢీకొట్టి ముక్కలు చెక్కలైందట. వాటిలో చిన్నాచితకా ముక్కలన్నీ నామరూపాల్లేకుండా పోగా, మిగిలిపోయిన అతి పెద్ద భాగమే మన చందమామగా రూపుదిద్దుకుంది! అంటే చంద్రునికి జన్మనిచ్చే క్రమంలో దాని తల్లి ఏకంగా ప్రాణత్యాగమే చేసిందన్నమాట. అంతేకాదు, థియా ఢీకొన్న ఫలితంగా భూ అక్షం కూడా భారీ మార్పుచేర్పులకు లోనై ఇప్పుడున్న క్రమంలోకి మారింది. దాంతో జీవకోటి ప్రాదుర్భావానికి, అందుకు అనువైన వాతావరణం అమరేందుకు భూమి మరింత వీలుగా మారిందట. అలా థియా తాను కనుమరుగైపోతూ కూడా ఇటు భూమికి ఎనలేని సాయం చేయడమే గాక, అటు చంద్రునికి ఏకంగా ఉనికినే ఏర్పరచింది.

### గుట్టు విప్పిన ఐసోటోపులు


థియా ఉనికిని ఖగోళ శాస్త్రవేత్తలు చాలాకాలం క్రితమే దాదాపుగా నిర్ధారించారు. అయితే అది ఎంత పరిమాణంలో ఉండేది, దాని మూలాలేమిటి, కూర్పు ఎలాంటిది వంటి ప్రశ్నలకు ఇంకా జవాబులు లభించాల్సే



ఉంది. వీటికి సమాధానాలు కనిపెట్టేందుకు జర్మనీలోని మాక్స్ ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సోలార్ రీసెర్చ్, యూనివర్సిటీ ఆఫ్ షికాగో ఒక భారీ ప్రయోగానికి తెరతీశారు. అందులో భాగంగా ఇనుము, రాళ్లు తదితరాలతో పాటు అపోలో అంతరిక్ష యాత్రలో భాగంగా చంద్రుని పై నుంచి, పలు సమీప ఉల్కల నుంచి వ్యోమగాములు తెచ్చిన ఆరు నమూనాల ఐసోటోపులను పరీక్షించారు. ముఖ్యంగా భూమి, చంద్రుడు, ఉల్కల తాలూకు ఐసోటోపుల పరస్పర నిష్పత్తిని రివర్స్ ఇంజనీరింగ్‌గా పేర్కొనే ప్రక్రియ ద్వారా పోల్చి చూశారు.

### చందమామ ఎలా పుట్టాడంటే..?

# శని వలయాలు 'కనిపించుట' లేదు!




థియా మన సౌరకుటుంబ లోపలి భాగంలోనే ఏర్పడిందని, అందులోనూ భూమి కంటే సూర్యునికి దగ్గరగా ఉండేదని తేల్చారు. అంతేగాక సౌరమండలంలో భూ గ్రహం ఉన్న అకర్బన మండల పరిధిలోనే థియా కూడా ఉండేదని అధ్యయన సారథి తిమో హోప్ వివరించారు. "భూమి కంటే కూడా సూర్యునికి థియా దగ్గరగా ఉండేది గనుక మరింత వేడిగా, వాయుమయంగా ఉండేదన్నది వాస్తవం. భూమితో పోలిస్తే చంద్రుడు చాలా పొడిగా ఉండేందుకు ఇది కూడా ముఖ్య కారణమే" అని ఆయన వివరించారు. బుధ, శుక్ర గ్రహాల నుంచి కూడా నమూనాలను సేకరించగలిగిన నాడు థియాకు సంబంధించి మరిన్ని ఆసక్తికరమైన అంశాలు కచ్చితంగా వెలుగులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ వివరాలను సైన్స్ జర్నల్ తాజా సంచికలో ప్రచురించారు.

శని. అందమైన వలయాలతో సౌరకుటుంబం మొత్తంలోనూ అత్యంత ప్రత్యేకంగా కన్పించే గ్రహం. అది కాస్తా తాజాగా భారీ మార్పుచేర్పులకు లోనవుతోంది. అంటే మరేమీ లేదు. శని గ్రహం చుట్టూ అందంగా చుట్టుకుని కన్పించే వలయాలు దాదాపుగా 'మటుమాయం'అయిపోతున్నాయి! ఆదివారం రాత్రి వినువీధిలోకి విహంగవీక్షణం చేసిన ఔత్సాహికులందరికీ ప్రపంచవ్యాప్తంగా ఈ పరిణామం కొట్టొచ్చినట్టుగా కన్పించి ఆశ్చర్యపరిచింది. అయితే అంతమాత్రాన శని గ్రహానికి నిజంగానే ఏదో 'శని'దాపురించిందని మనమెవరమూ ఆందోళన పడాల్సిన పనేమీ లేదట! ఎందుకంటే దాని వలయాలు నిజానికి ఎటూ మాయం కాలేదని ఖగోళ శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. "అది కేవలం మన దృక్ భ్రాంతి మాత్రమే. ఎందుకంటే ప్రస్తుతం శని భూమికి ఏటవాలు కోణంలో ఉంది. దాంతో దాని తాలూకు వలయాలు భూమి నుంచి కన్పించడం తాత్కాలికంగా దాదాపు అసాధ్యంగా మారింది. మరీ ముఖ్యంగా ఔత్సాహికులు ఉపయోగించే చిన్నాచితకా టెలిస్కోపుల సాయంతో వాటిని చూడటం కనాకష్టం"అని వారు వివరించారు.

### 'రింగ్'క్రాసింగ్!

ప్రస్తుతం భూమి నుంచి చూస్తే శని వలయాలు మాయమైనట్టు కన్పించేందుకు రింగ్ ప్లేన్ క్రాసింగ్‌గా పేర్కొనే అరుదైన దృగ్విషయమే కారణమట. ఈ సమయంలో భూమి సరిగ్గా శని గ్రహం తాలూకు వలయాల తలానికి సమాంతరంగా పయనిస్తుందని సైంటిస్టులు చెప్పుకొచ్చారు. దాంతో ఈ సమయంలో భూమి నుంచి చూస్తే ఆ వలయాలు పైనుంచో, కిందినుంచో కాకుండా సరిగ్గా ఒక పక్కనుంచి మాత్రమే కన్పిస్తాయి. దాంతో అవక్కడ లేవనే అనిపిస్తుంది.

అదీ సంగతి!



ఎంత రింగ్ క్రాసింగ్ ప్రభావమైనా సరే, అంత పెద్ద శని గ్రహాన్ని పాముల మాదిరిగా చుట్ట చుట్టుకుని ఉండే అందాల వలయాలు కన్పించకుండా పోవడం ఏమిటని అనిపించడం సహజమే. కాకపోతే అందుకు సహేతుకమైన కారణం కూడా లేకపోలేదని సైంటిస్టులు చెబుతున్నారు. "శని వలయాలు ఏకంగా 2.8 లక్షల కిలోమీటర్ల వ్యాసంతో కూడుకుని ఉంటాయి. కానీ అంతా చేస్తే వాటి మందం మాత్రం కేవలం కొన్ని పదుల మీటర్లే! పైగా ఈ దశలో వాటినుంచి భూమికేసి వెలువడే సూర్యరశ్మి కూడా అత్యంత స్వల్పం. వెరసి సుదూరంలో ఉన్న మన భూ గ్రహం నుంచి వాటిని సమాంతరంగా, అంటే ఒక పక్కగా చూసినప్పుడు దాదాపుగా కన్పించవు. దాంతో అవసలు లేవనే అన్పిస్తుంది"అని వివరించారు.

సమాన వంపు కోణం!

శని అక్షం కూడా భూ అక్షం మాదిరిగానే సరిగ్గా 26.7 డిగ్రీల కోణంలో వంపు తిరిగి ఉంటుంది. దీనికి తోడు సూర్యుని చుట్టూ పరిభ్రమించేందుకు శనికి ఏకంగా 29.4 ఏళ్లు పడుతుంది. దాంతో రెండు గ్రహాల పరిభ్రమణ క్రమంలో భూమి నుంచి మనం శని వలయాలను చూసే కోణం విపరీతంగా మారుతూ ఉంటుంది. ఆ క్రమంలో కొన్నేళ్ల పాటు అవి సాధారణ టెలిస్కోపుల నుంచి కూడా మనకు కొట్టొచ్చినట్టుగా కనువిందు చేస్తాయి. కాకపోతే ప్రతి 13 నుంచి 15 ఏళ్లకోసారి మాత్రం కొంతకాలం పాటు ఇలా అసలు కన్పించకుండా పోతాయి. అసలున్నాయా, లేవా అనిపిస్తాయి. ఈ ఏడాది మార్చి 23న తొలిసారి రింగ్‌ప్లేన్ క్రాసింగ్ జరిగింది. కానీ అది ఉదయం పూట కావడంతో భూమి నుంచి దాదాపుగా కన్పించకుండాపోయింది. తాజాగా ఆదివారం మాత్రం ఈ పరిణామం సాయం సమయంలో జరగడంతో అందరికీ కనువిందు చేసిందన్నమాట. మరో ఐదేళ్లకల్లా, అంటే 2030 నాటికి శని వలయాలు భూమి నుంచి ఎప్పట్లా మళ్లీ పూర్తిస్థాయిలో కనువిందు చేయనున్నాయి.

# ఆత్మనిగ్రహం... ఆత్మస్థైర్యం

మనస్సు చంచలమైనది. అది నిరంతరం ఏదో ఒక దానిగురించి ఆలోచిస్తూ ఉంటుంది. అలాంటి మనస్సును స్వేఛగా వదిలేస్తే ఇంద్రియాలకు అధీనమైపోతుంది. కామక్రోధాదులను బలపరుస్తుంది. అహంకార మమకారాలను వ ృద్ధి చేస్తుంది. ఈ క్రమంలో ఇంద్రియాలకు లాలసుడైన మనిషి విచక్షణను కోల్పోయి క్షణిక సుఖాలకు దగ్గర అవుతాడు. దీంతో అభివ ృద్ధి నిలిచిపోయి అథఃపాతాళంలోకి పడిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే మనస్సును ఎప్పటికప్పుడు నిగ్రహించుకుంటూ ఇంద్రియ వశం కాకుండా మంచి పనులు మాత్రమే చేయాలనే నిబద్ధతతో మనస్సును అధీనంలో ఉంచుకోవడమే ఆత్మ నిగ్రహం. చంచలమైన మనస్సును నిశ్చలంగా చేయడం సాధారణమైన విషయం కాదు. సామాన్యులకే కాదు, అత్యంత శూరుడైన అర్జునికి కూడా మనస్సును నిగ్రహించుకోవడం సాధ్యం కాలేదు. మనసును నిగ్రహించడం వాయువును బంధించడం కన్నా కష్టమైందని అర్జునుడే స్వయంగా అన్నాడు. భారత యుద్ధం ప్రారంభం కావడానికి ముందు తనకు సారధ్యం వహిస్తున్న శ్రీ క ృష?నితో అర్జునుడు ఈ మాటలు పలికాడు. యుద్ధంలో ప్రతిపక్షం మీద ద ృష్టి సారించి తన తాత భీష్ముడు, గురువు ద్రోణాచార్యుడు, సహాధ్యాయ గురుపుత్రుడు అశ్వత్థామ, అన్నదమ్ములైన కౌరవ సోదరులను చూసి విషాదంలో పడి పోయాడు. వారంతా తన స్వజనం కావడంతో యుద్ధం చేయడానికి అతనికి మనస్కరించలేదు. దాంతో అతని చేతిలో నుంచి ధనస్సును జార విడుస్తూ "క ృషా? నాకు విజయం వద్దు... రాజ్య సుఖాలు వద్దు... ఆచార్యుణి?, పితామహుణి?, బంధువులను నేను సంహరించలేను" అంటూ మౌనం వహించి విముఖుడై కూర్చుండిపోయాడు. అతని మనస్సు నిగ్రహాన్ని కోల్పోయింది. అందువల్లనే అర్జునికి ఇలాంటి స్థితి ఏర్పడింది. ఇది గమనించిన శ్రీ క ృష?డు అర్జునుణి? యుద్ధానికి సన్నద్ధం చేయడానికి ఎంతో శ్రమ పడాల్సి వచ్చింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 18 అధ్యాయాలుగా ఉండే భగవద్గీతను బోధించాడు. భౌతికమైనవి, తాత్వికమైనవి అనేకానేక విషయాలు తాను గురువుగా మారి అర్జునునికి బోధించాడు.



దాంతో అర్జునుడు శత్రువులను సంహరించడానికి అంగీకరించాడు. మనోనిగ్రహం పొందడం చేతనే అర్జునుడు తిరిగి మామూలు స్థితికి వచ్చాడు. తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడు. దీనినే మనం నిత్య జీవిత పోరాటంలో పాఠంగా మలచుకోవాలి. ఆ పాఠం మనల్ని సత్యసంధులుగా, న్యాయవేత్తలుగా, నీతిపరులుగా తీర్చిదిద్దుతుంది. మనో నిగ్రహం అలవడితే సద్గుణ సంపన్నులు అవుతారు. భక్తి, జ్ఞాన, వైరాగ్య భావనలు కలిగి, సమద ృష్టి అలవడుతుంది. అయితే ఆత్మ నిగ్రహానికి, ఆత్మస్థైర్యానికి అవినాభావ సంబంధం ఉంది. ఆత్మ స్థైర్యం ఉన్న మనిషికి ఆత్మ నిగ్రహం ఏర్పడుతుంది. ఆత్మ పట్ల నమ్మకం, విశ్వాసం ప్రోది చేసుకున్న వ్యక్తి ఆత్మ స్థైర్యాన్ని సంపూర?ంగా కైవసం చేసుకోవచ్చు. స్వార్థరహితమైన మనసు, ప్రవత్తి, వ్యాపకం వంటివి మనిషి ధీరోదాత్తతకు ఉపకరణాలు. ఏ ప్రలోభాలకూ లొంగని స్వభావం వల్ల మనిషి ఆత్మస్థైర్యాన్ని సంతరించుకుంటాడు. దైవం పట్ల ప్రత్యేక శ్రద్ధ లేకపోయినప్పటికీ తన పట్ల గురి, నమ్మకం ఉన్న వ్యక్తి ఆత్మస్థైర్య సంభూతుడే అవుతాడు. ఆత్మ స్థైర్యం మనిషి శక్తి సామర్థ్యాలను ద్విగుణీక ృతం చేస్తుంది. పిరికితనాన్ని పారదోలుతుంది. విద్యార్జనకు, ఆరోగ్య సాధనకు తోడ్పడుతుంది. భిన్నత్వం గల సమాజంలో ఏకతాభావన సాధించేందుకు బలం ఇస్తుంది. ఆధ్యాత్మిక అంశంలో సైతం ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల జీవితంలో ఉన్నత సోపానాలను అధిరోహించాలనుకునే ప్రతివ్యక్తి ఆత్మస్థైర్యం పెంపొందించుకుంటే ఆత్మనిగ్రహం దానికదే సొంతమవుతుంది. మనోనిగ్రహం ఆధ్యాత్మిక సాధనకు అత్యవసరం. లౌకిక విషయాల సాధనకు కూడా మనో నిగ్రహం అవసరం. అలాంటపుడే మనిషి సజ్జనుడుగా నలుగురిలో కీర్తింపబడతాడు. చంచల చిత్తమైన మనస్సును, విషయలోలత్వం నుంచి మరల్చి ఆత్మయందే స్థాపితం చేసి ఆత్మకు సర్వదా అధీనమై ఉండేటట్లు చేయాలని భగవద్గీత కూడా స్పష్టం చేసింది.


స్మార్ట్‌ఫోన్స్‌తో 12 ఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం
పొంచి ఉన్న మానసిక అనారోగ్యం, ఊబకాయం
చుట్టుముడుతున్న నిరాశ, నిద్రలేమి సమస్యలు
స్క్రీన్ వినియోగం తగ్గించాలంటున్న నిపుణులు

# ఫోన్.. సమస్యల జోన్

తిండి, బట్ట, నీడ.. వాటి సరసన స్మార్ట్‌ఫోన్ కూడా వచ్చి చేరింది. ఎంతలా అంటే ఈ ఉపకరణం లేకుంటే జీవితమే లేదన్నంతగా. టీనేజ్‌కు రాకముందే పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం హానికరమని ఒక కొత్త అధ్యయనం తెలిపింది. చంటి పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు వారి స్మార్ట్‌ఫోన్లలో వీడియోలను చూపిస్తున్నారు. పిల్లలకు నడక మొదలైన నాటి నుంచే వారికి మొబైల్ ఫోన్లు అలవాటు చేస్తున్నారు. 'ఫోన్ ఇస్తే చాలు.. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ ఓ మూలన కూర్చుంటారు. వాళ్లతో ఎటువంటి ఇబ్బంది ఉండదు'అనే ఆలోచనతో బలంగా అమలు చేస్తున్నారు. చదువు, విజ్ఞానం కోసం పిల్లలు స్మార్ట్ ఫోన్స్‌తో వెచ్చించే సమయం పిసరంత అయితే.. వీడియో గేమ్స్, రీల్స్, చాటింగ్‌కు సమయం కొండంత ఉంటోంది. అయితే పిల్లలకు స్మార్ట్‌ఫోన్స్ ఇవ్వడం స్వయంగా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టినట్టేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పీడియాట్రిక్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం 12 ఏళ్లలోపు పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వల్ల మానసిక అనారోగ్య సమస్యలు, ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేలింది. అంతేకాదు.. ఇతరులతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్స్ ఉన్న పిల్లల్లో నిరాశ, నిద్రలేమి వంటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని వెల్లడైంది.

### ఎవరు విశ్లేషించారంటే..

యూఎస్‌లో 2018 నుంచి 2020 మధ్య కాలంలో అడాల్‌సెంట్ బ్రెయిన్ కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ (ఏబీసీడీ) అధ్యయనంలో 10,588 మంది కౌమారదశ పిల్లలు పాలుపంచుకున్నారు. నేషనల్



ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూర్చిన ఈ అధ్యయనం యూఎస్‌లో 'మెదడు అభివ ృద్ధి, పిల్లల ఆరోగ్యం'పై అతిపెద్ద దీర్ఘకాలిక అధ్యయనంగా నిలిచింది. చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆఫ్ ఫిలడెల్ఫియా, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అధ్యయన సమాచారాన్ని విశ్లేషించారు. వారి కంటే మెరుగ్గా..: ఏబీసీడీ అధ్యయనంలో పాల్గొన్న వారిలో 63.6% మందికి స్మార్ట్‌ఫోన్స్ ఉన్నాయి. సగటున 11 ఏళ్లకే వారు ఈ ఉపకరణాన్ని దక్కించుకున్నారు. ఆ డేటా ఆధారంగా చిన్న పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్ ఉండటం వల్ల నిద్రలేమి, ఊబకాయం వంటి ప్రమాదాలు పెద్దవారి కంటే ఎక్కువగా ఉన్నాయని పరిశోధకులు నిర్ధారించారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారిలో తక్కువ వయసున్న పిల్లల్లో ఆరోగ్య ఫలితాలు మరింత దిగజారుతున్నాయని వెల్లడైంది. 12 సంవత్సరాల వయసులోపు స్మార్ట్‌ఫోన్ పొందిన పిల్లలను, స్మార్ట్‌ఫోన్ లేని పిల్లలను కూడా ఈ అధ్యయనం పోల్చింది. ఒక సంవత్సరం తరువాత స్మార్ట్‌ఫోన్‌లు లేనివారు వాటిని కలిగి ఉన్న వారి కంటే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని అనుభవిస్తున్నారని పరిశోధకులు కనుగొన్నారు. పిల్లల దగ్గర ట్యాబ్లెట్ పీసీలు లేదా ఐప్యాడ్స్ వంటి ఇతర పరికరాలు ఉండవచ్చని.. వాటి వినియోగం వల్ల కూడా ఫలితాలు ఇలాగే ఉంటాయని తెలిపారు. ఓ కన్నేసి ఉంచండి..: అయితే స్మార్ట్‌ఫోన్లు కౌమారదశలో ఉన్న అందరి ఆరోగ్యానికి హానికరమని తాము చెప్పడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. సానుకూల, ప్రతికూల పరిణామాలను సమతౌల్యం చేస్తూ అధిక స్క్రీన్ వినియోగం వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలను జాగ్రత్తగా పరిశీలించాలని వారు సూచిస్తున్నారు. పిల్లలకు ఫోన్ ఇచ్చే ముందు ఎంత సమయం వాడాలనే అంశాన్ని స్పష్టంగా వివరించాలన్నారు. బెడ్‌రూమ్‌లో, భోజనం, హోంవర్క్ సమయంలో ఎలా వాడాలో తెలియజేయాలని... ప్రైవసీ, కంటెంట్ సెట్టింగ్స్‌ను మార్చాలని సూచిస్తున్నారు. పిల్లలు వారి ఫోన్లలో ఏమి చేస్తున్నారో పర్యవేక్షించాలని... అనుచితమైన కంటెంట్‌కు వారు గురికాకుండా, స్మార్ట్‌ఫోన్లు నిద్రకు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని చెబుతున్నారు.

| భారత్‌లో వయసుల వారీగా స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారి శాతం.. | |
| --- | --- |
| వయసు | సొంత స్మార్ట్‌ఫోన్ |
| 8-9 | 30 |
| 12 | 70 |
| 10-14 | 83 |

| మొబైల్ స్క్రీన్ ముందు రోజూ వెచ్చిస్తున్న సమయం... | |
| --- | --- |
| వయసు | గంటలు |
| 2-4 | 2-2.5 |
| 5-8 | 3, ఆపైన |
| 8-12 | సగటున 5 |

ప్రపంచవ్యాప్తంగా 12 ఏళ్లలోపు పిల్లల్లో 71%, 10 ఏళ్లలోపు చిన్నారుల్లో 42% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్ ఉంది.

ప్యూ రీసెర్చ్ ప్రకారం 2024లో 13-17 ఏళ్ల టీన్స్‌లో 95% మంది స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నారు.

12 ఏళ్లలోపు వారిలో 42% మంది ప్రతిరోజూ సగటున 2-%4 గంటలు డిజిటల్ తెరల ముందు గడుపుతున్నారు.

# వెనక్కి తగ్గిన 'సాథీ'!

ఉద్దేశాలు మంచివైనప్పుడు దాపరికాలు అవసరం లేదు. జనానికి మేలు చేయటమే ధ్యేయమైనప్పుడు చాటుమాటు చర్యలు సరికాదు. రెండేళ్ల క్రితం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్ మూణె?ల్లలో ఫోన్లలో ఉండితీరాలంటూ కేంద్రం మొబైల్ ఉత్పత్తిదారులకు మొన్న శుక్రవారం చడీచప్పుడూ లేకుండా ఇచ్చిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదం కావటం ఇందువల్లే. మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తిన విమర్శలకు జడిసి ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఉత్పత్తవుతున్న, దిగుమతవుతున్న ఫోన్లకు వర్తించటంతోపాటు ఇప్పటికే వినియోగదారుల దగ్గరున్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ యాప్‌ను చేరేయాలని టెలికమ్యూనికేషన్ల విభాగం మూడు రోజుల క్రితం మొబైల్ ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది. తాజాగా అది తప్పనిసరి కాదంటూ ప్రకటించింది. పౌరుల శ్రేయస్సును ఆశించి, వారు మోసగాళ్ల బారిన పడకుండా చూసేందుకు ఇది రూపొందించామనీ, ఇందులో గూఢచర్యం లేదా ఫోన్ సంభాషణల పర్యవేక్షణ ఉద్దేశం లేనేలేవనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సంజాయిషీ ఇచ్చారు. దాదాపు కోటిన్నరమంది దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధి పొందుతున్నారనీ, 41 లక్షల మోసపూరిత మొబైల్ నంబర్లను గుర్తించి నిరోధించామనీ, అపహరించిన దాదాపు 26 లక్షల మొబైల్ సెట్ల జాడ కనిపెట్టి 7 లక్షల సెట్లను వాటి యజమానులకు అందించామనీ సింధియా చెబుతున్నారు. ఈ గణాంకాలతో విభేదించాల్సిన అవసరం లేదు. కానీ యాప్ ద్వారా ప్రయోజనాలు వెల్లువెత్తుతుంటే ఆ మాటే చెప్పి, మరింతమందిని ప్రోత్స హించవచ్చు. తదుపరి చర్యలు అవసరమనుకుంటే వెల్లడించవచ్చు. ఇదేం లేకుండా రహస్య చర్య ఆంతర్యమేమిటి? దాదాపు నలభయ్యేళ్ల క్రితం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ 'పోస్టల్ బిల్లు' తీసుకొచ్చి నప్పుడు జరిగిందేమిటో పాలకులు గ్రహించివుంటే వ్యక్తిగత గోప్యతను పౌరులు ఎంత ప్రాణప్రదంగా పరిగణిస్తారో అర్థమై ఉండేది. కనీవినీ ఎరుగని స్థాయిలో 400 స్థానాలకు పైగా కైవసం చేసుకుని, తిరుగులేదనుకున్నవేళ పౌరులకు తెలియకుండా వారి ఉత్తరా లను చదివేందుకుద్దేశించిన బిల్లు తీసుకొచ్చి ఆయన అభాసుపాలయ్యారు. జస్టిస్ పుట్టస్వామి కేసులో 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. జాతీయ భద్రత లేదా సముచిత ప్రజాప్రయోజనం ఉన్నదని




ప్రభుత్వం భావిస్తే గోప్యత నియంత్రణకు తగిన చట్టం తీసుకురావొచ్చని స్పష్టం చేసింది. అప్పుడు ప్రజల్లో, పార్లమెంటులో విస్త ృత చర్చ జరుగుతుంది. ఇవేమీ లేకుండా ఒక నోటీసు ద్వారా పనికానిచ్చేద్దామనుకోవటం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినా మన దగ్గర డిజిటల్ వినియోగం బాగా పెరిగింది. క్రయవిక్రయాలు, చెల్లింపులు, వసూళ్లు, ఆన్‌లైన్ నమోదులు ముమ్మర మయ్యాయి. వాటితోపాటే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. డిజిటల్ అరెస్టు పేరుతో మోసగాళ్లు కోట్లు కాజేస్తున్నారు. ఆ నేరగాళ్లను పట్టుకోవటానికీ, పోగొట్టుకున్న ఫోన్లు పొందేందుకూ 'సంచార్ సాథీ' తోడ్పడటం నిజమే కావొచ్చు. కానీ గుప్పెడుమంది నేరగాళ్లను పట్టుకోవడానికి కోట్లాదిమందిని నిఘా నీడలోకి తెస్తామనటం ఏం తర్కం? ఉత్పత్తిదారులకు తప్పనిసరంటూ ఆదేశాలిచ్చి, ఇష్టపడకపోతే వినియోగదారులు తొలగించుకోవచ్చని చెప్పడంలో మర్మమేమిటి? వ్యక్తిగత గోప్యత విషయంలో పౌరులకు ఎంత పట్టింపు ఉంటుందో నిత్యజీవితంలో చూస్తుంటాం. తల్లిదండ్రులు తమ ఫోన్లు గమనిస్తున్నారంటే పిల్లలకు కోపం. ప్రాణ స్నేహితుడైనా చాటుగా ఫోన్ చూస్తే సహించరు. భార్యాభర్తలే ఒకరి ఫోన్లు మరొకరు చూశారని తెలిస్తే దుమ్మెత్తిపోసుకుంటారు. అలాంటిది ప్రభుత్వ నిఘాకు అవకాశమిచ్చే యాప్‌ను జనం అంగీకరించగలరా? కాల్స్ వినేందుకూ, ఎస్సెమ్మెస్‌లు, ఫోన్ నంబర్లు, ఫొటోలు వగైరాలన్నిటినీ చూసేందుకూ... ఆఖరికి మనకు తెలియకుండా కెమెరా వినియోగానికి కూడా ఈ యాప్ అవకాశమిస్తుందన్నది నిపుణుల మాట. బహుశా '1984' రచయిత జార్జి ఆర్వెల్ కూడా ఇంత చేటు నిఘా ఊహించలేదు. ఏదేమైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అది వివేకవంతమైన చర్య.

# మొదటి సినిమా టైమ్‌లో తెలుగు రాదు కానీ ఇప్పుడేమో!




టాలీవుడ్‌లో వేగంగా ఎదుగుతున్న హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన సంయుక్త మీనన్ ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్నేళ్లుగా ఆమె నటించిన సినిమాలు వరుస విజయాలను అందుకోవడంతో ఇండస్ట్రీలో ఆమెకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న సంయుక్త చేసిన కొన్ని వ్యాఖ్యలు, ముఖ్యంగా ఆమె తెలుగులో మాట్లాడిన తీరు ఇప్పుడు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. సినిమాల్లో తన క్యూట్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంయుక్త, నిజ జీవితంలో కూడా అంతే సరదాగా మాట్లాడే వ్యక్తిత్వం కలిగినట్టుగా ఆ పోడ్‌కాస్ట్ చూస్తుంటే అర్థమవుతుంది. ముఖ్యంగా ఆమె తెలుగులో మాట్లాడే విధానం ప్రేక్షకులను మరింత ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాతనే తెలుగు నేర్చుకున్న సంయుక్త, తన మొదటి సినిమా టైమ్ లో తనకు తెలుగు రాదని నిజాయితీగా ఒప్పుకున్నారు. కానీ సెకండ్ మూవీ విరూపాక్ష టైమ్ లో తాను తెలుగు నేర్చుకున్నానని, తనకు తెలుగుని చాలా ఈజీగా నేర్పించేవాళ్లు ట్యూటర్లుగా ఉన్నారని, వారి వల్లే తాను చాలా త్వరగా తెలుగు నేర్చుకోగలిగానని, మనం ఏదైనా భాషలో మాట్లాడితే దానికి సంబంధించి ఓ బాడీ లాంగ్వేజ్ ఉంటుందని, తన మాతృభాష మాట్లాడేటప్పుడు తన బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో తెలుగు మాట్లాడేటప్పుడు కూడా తన బాడీ లాంగ్వేజ్ దాదాపు ఒకేలా ఉంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.కాగా ఆ పాడ్‌కాస్ట్‌లో సంయుక్త తెలుగులో మాట్లాడుతున్న వీడియో క్లిప్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంయుక్త తెలుగు నేర్చుకున్నప్పటికీ, ఇప్పుడు కూడా తెలుగును కొంత ఇంగ్లీష్‌తో మిక్స్ చేస్తూ మాట్లాడుతుంది. కొన్నిసార్లు ఆమె మాట్లాడే మాటలు కొంచెం బ్రోకెన్‌గా ఉన్నా, తెలుగులో మాట్లాడాలని అమ్మడు చేస్తున్న మాత్రం అభిమానులకు



చాలా క్యూట్‌గా అనిపిస్తోంది. వాస్తవానికి ఇలా ఎవరైనా సగం సగం తెలుగు మాట్లాడే సందర్భాల్లో సాధారణంగా సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎక్కువగా కనిపించినా, సంయుక్త విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఆమె మాట్లాడే తీరు సహజంగా ఉండటమే కాకుండా, భాషను నేర్చుకోవడానికి చేస్తున్న ప్రయత్నం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. తెలుగు మాట్లాడేందుకు ఆమె చేస్తున్న ప్రయత్నం చాలా జెన్యూన్‌గా ఉందని, హీరోయిన్ అయినా ఇంత సింపుల్‌గా మాట్లాడటం చాలా బాగుందంటూ పలువురు అభిమానులు ఆ వీడియోలకు కామెంట్లు చేస్తున్నారు. ఇక సంయుక్త కెరీర్ విషయానికొస్తే ఆమె ఇప్పటికే టాలీవుడ్‌లో వరుస విజయాలతో మంచి స్థానం సంపాదించుకుంది. సంయుక్త నటించిన బింబిసార, సార్, విరూపాక్ష లాంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను అందుకున్నాయి. సంయుక్త చేసిన సినిమాల్లో అఖండ2 తప్ప మిగిలిన అన్నీ సినిమాలూ కమర్షియల్ గా కూడా వర్కౌట్ అయినవే. రీసెంట్ గా శర్వానంద్ తో నారీ నారీ నడుమ మురారి సినిమాతో కూడా సంయుక్త మరో హిట్ ను ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం తన చేతిలో మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులుండటంతో టాలీవుడ్‌లో ఆమెకు ఉన్న డిమాండ్ తగ్గేలా కనిపించడం లేదు. ఒకవైపు సినిమాలతో విజయాలు సాధిస్తూ, మరోవైపు సోషల్ మీడియాలో తన సహజ స్వభావంతో అభిమానులను ఆకట్టుకుంటూ సంయుక్త మీనన్ ఇప్పుడు టాలీవుడ్‌లో అత్యంత పాపులర్ హీరోయిన్‌లలో ఒకరిగా నిలుస్తోంది. ఆమె మాట్లాడే క్యూట్ తెలుగు నుంచి, అభిమానులతో కలిసిపోవాలనే ప్రయత్నం వరకు అన్నీ కలిపి ఆమెకు మరింత అభిమానాన్ని తెచ్చిపెడుతున్నాయి.

### మూడవ ప్రపంచ యుద్ధం మొదలైనా

# ‘వారణాసి‘ ఆగదు!






మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా విదేశాల్లో షూటింగ్ ప్లాన్ చేసిన సినిమాలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. యూరప్ వెళ్లే విమానాలు ఎక్కువగా దుబాయ్ మీదుగానే వెళ్లాల్సి ఉండటం, అక్కడ విమానాల రాకపోకలు నిలిచిపోవడంతో షూటింగ్స్ క్యాన్సిల్ చేసుకుంటున్నారు. ఎప్పుడు ఏ ప్రాంతం మీద బాంబులు జార విడుస్తారో తెలియని ఉద్రిక్తత పరిస్థుల నడుమ రిస్క్ తీసుకోవడానికి ఏ దర్శక, నిర్మాత సిద్దంగా లేరు. కానీ దర్శశిఖరం రాజమౌళి మాత్రం మూడవ ప్రపంచం యుద్ధం మొదలైన సరే వెనక్కి తగ్గేలా కనిపించలేదు.మీ వార్ మీది..నా వార్ నాది అంటూ అమెరికా-ఇజ్రయెల్-ఇరాన్ దేశాల మధ్య యుద్ధాన్ని సైతం లెక్కచేయకుండా పక్కా ప్రణాళిక సిద్దం చేస్తున్నారు. పక్కా ప్రణాళికతో జక్కన్న అండ్ కో షూటింగ్ కి సిద్దమవుతున్నారు. ఇటీవలే జార్జియాలో షెడ్యూల్ పూర్తి చేసుకున్న మహేష్ బాబు -రాజమౌళి బృందం, దుబాయ్ మీదుగా కాకుండా ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారు. దీంతో అంటార్కిటికా షెడ్యూల్ విషయంలోనూ రాజమౌళి ఇదే వ్యూహాన్ని రచిస్తున్నారు. అంటార్కిటాకు చేరుకునేందకు చాలా రకాల మార్గాలున్నాయి.కానీ రాజమౌళి ఆ మార్గంలో కాకుండా కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. దీనిలో భాగంగా తొలుత నేరుగా దక్షిణ అమెరికాకు వెళ్లి, అక్కడి నుండి అంటార్కిటికా చేరుకోనున్నారు. మరి అంటార్కిటికాలో యుద్ధం వచ్చే అవకాశం లేదా? అంటే అందుకు అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం అక్కడ ఎలాంటి యుద్ధ వాతావరణం లేదు.




అందుకు కారణం అంటార్కిటికా ఒప్పందం. 1959లో జరిగిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం, అంటార్కిటికాను కేవలం శాంతియుతమైన పనులకు , శాస్త్రీయ పరిశోధనలకు మాత్రమే ఉపయోగించాలి. అక్కడ సైనిక కార్యకలాపాలపై నిషేధం ఉంది. ఈ ఖండంలో ఎటువంటి సైనిక స్థావరాలను నిర్మించడం, ఆయుధాలను పరీక్షించడం లేదా సైనిక విన్యాసాలు చేయడం పూర్తిగా నిషేధం. ఏ ఒక్క దేశం కూడా అంటార్కిటికా మాదే అని సొంతం చేసుకోలేదు. ఇది ప్రపంచ దేశాల ఉమ్మడి ఆస్తిగా పరిగణించబడుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం తవ్వకాలు జరపడం కూడా నిషేధించబడింది. కేవలం పర్యాటకం , పరిశోధనలకు మాత్రమే అనుమతి ఉంటుంది. షూటింగ్ అనుమతులు కూడా ఉండవు. కానీ రాజమౌళి తన ఇన్ ఫ్లూయెన్స్ తో -వారణాసి- షూటింగ్ అనుమతులు సంపాదించారు. దీంతో రాజమౌళి అండ్ కో ఎలాంటి ఇబ్బంది లేకుండా వారణాసి షూటింగ్ చేసుకోవచ్చు. అక్కడ వరకూ చేరడమే కాస్త సాహసంగా పరిగణించాలి.






# గ్లామర్ తో పిచ్చెక్కిస్తున్న దేవియాని శర్మ!




ఈ మధ్యకాలంలో ఎక్కువగా సినిమా సెలబ్రిటీలు తమ ఉనికిని చాటుకోవడానికి సోషల్ మీడియాను అతిపెద్ద ప్లాట్ఫారం గా చేసుకుంటున్నారు. సినిమాలలో అవకాశాలు వచ్చిన రాకపోయినా ఇటు సోషల్ మీడియాలో మాత్రం నిత్యం యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. అందులో భాగంగానే ఎంతోమంది గ్లామర్ ప్రదర్శిస్తూ అభిమానులలో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంటున్నారని చెప్పాలి . ఈ క్రమంలోనే తన అందంతో, అభినయంతో ఎప్పటికప్పుడు ట్రెండీ ఔట్ఫిట్స్ తో వార్తల్లో నిలిచే దేవియాని శర్మ ఇప్పుడు తాజాగా స్విమ్ సూట్ తలపించేలా గ్రీన్ కలర్ డ్రెస్ లో కనిపించి తన అందాలతో మెస్మరైజ్ చేసింది. రాళ్లపై చాలా ప్రత్యేకంగా ఫోజులు ఇచ్చిన ఈమె.. అందులో తన కాన్ఫిడెంట్ లెవెల్స్ ను మరింత పెంచుకుందనే చెప్పాలి. గ్లామర్ తో హీట్ పుట్టించడమే కాకుండా హుందాతనంగా స్పెషల్ ఫోజులు ఇచ్చిన తీరుకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం దేవియాని శర్మ షేర్ చేసిన ఈ అవుట్ ఫిట్ సోషల్ మీడియాలో హీట్ పుట్టిస్తోంది..అసలే వేసవి మొదలవుతుంటే.. భగభగ మండే సూర్యుడు తాపానికి తట్టుకోలేకపోతుంటే.. మీరేమో ఇలా గ్లామర్ వలకబోస్తూ నెట్టింట హీట్ పుట్టిస్తున్నారు అంటూ అభిమానులు సరదాగా కామెంట్లు చేస్తున్నారు. ఇక ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. దేవియాని శర్మ 1993 మే 30న న్యూఢిల్లీలో సునీల్ శర్మ , నీనా శర్మ దంపతులకు జన్మించింది. ఈమెకు సోదరి సోనం శర్మ ఉన్నారు. టీనేజ్ లోనే మోడలింగ్ వైపు వెళ్లిన ఈమె.. నటనపై ఆసక్తితో కొన్ని నాటకాలలో కూడా నటించింది.. 2020లో వచ్చిన రొమాంటిక్ ప్రేమ కథ చిత్రం భానుమతి అండ్ రామకృష్ణ సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన దేవియాని.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ..ఇక అటు జియో హాట్ స్టార్ లో రొమాంటిక్, సైతాన్ చిత్రాలతో పాటు సేవ్ ది టైగర్స్ వంటి సిరీస్ లతో విపరీతమైన పేరు కూడా సొంతం చేసుకుంది. ఇకపోతే ఈమె మొదట తన సినిమా కెరియర్ ను హిందీ పరిశ్రమ నుండి ప్రారంభించడం గమనార్హం . లవ్ శుదా చిత్రం ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.. ఇందులో చిన్న పాత్ర పోషించి ప్రేక్షకులను మెప్పించింది.. ఇక ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న దేవియాని ఇలా అందాలు ఆరబోస్తూ ఇన్స్టాగ్రామ్ లో మంట రాజేస్తోంది.

# ఇతర స్టార్లను అనసూయ పరోక్షంగా ప్రశ్నిస్తుందా?




టాలీవుడ్ స్టార్ హీరో జూ. ఎన్టీఆర్ తాజాగా మహిళల గౌరవంపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. మొదటి నుంచి మహిళల పట్ల అపార గౌరవంతో ఉండే తారక్, మహిళా దినోత్సవం సందర్భంగా బెంగళూరులో జరిగిన ఒక ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మహిళలను గౌరవించే సంస్కారం పుట్టుకతోనే ప్రారంభం కావాలని పేర్కొన్నారు. ముఖ్యంగా తన ఇద్దరు కొడుకులను మహిళలను గౌరవించేలా పెంచుతానని తారక్ ఇచ్చిన మాట అభిమానులతో పాటు నెటిజన్లను ఆకట్టుకుంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో పలువురు సినీ ప్రముఖులు కూడా స్పందిస్తున్నారు. ఎన్టీఆర్ వీడియోను షేర్ చేసిన అనసూయ ఈ క్రమంలో సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకంగా దృష్టిని ఆకర్షించాయి. మహిళా సాధికారత, సమానత్వం వంటి అంశాలపై తరచూ తన అభిప్రాయాలను వెల్లడించే అనసూయ, తారక్ మాట్లాడిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ స్పందించారు. మహిళల గౌరవం గురించి ఒక స్టార్ హీరో బహిరంగంగా మాట్లాడటం చూడటం చాలా ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ప్రభావం కలిగిన వ్యక్తులు ఇలాంటి విషయాలపై మాట్లాడితే అది మంచి మార్పుకు దోహదపడుతుందని ఆమె అభిప్రాయపడినట్టు కనిపిస్తోంది. ూశ్రీంశీ =ఖుం - మొదటి సినిమా టైమ్‌లో తెలుగు రాదుడ కానీ ఇప్పుడేమో! మిగిలిన స్టార్లు స్పందించాలి అయితే అనసూయ పోస్టులో వేరే విషయాలు కూడా ప్రతిస్ఫుటిస్తున్నాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరో మహిళల గురించి మాట్లాడటాన్ని ప్రశంసించిన ఆమె వ్యాఖ్యలు, ఇతర స్టార్ హీరోలు ఈ అంశంపై ఎక్కువగా స్పందించకపోవడంపై పరోక్షంగా ప్రశ్న లేవనెత్తినట్టుగా భావిస్తున్నారు. ప్రముఖులు సామాజిక అంశాలపై మాట్లాడితే అది సమాజంపై సానుకూల ప్రభావం చూపుతుందనే అభిప్రాయం అనసూయ వ్యాఖ్యల ద్వారా వ్యక్తమైందని కొందరు విశ్లేషిస్తున్నారు. మహిళల భద్రత, గౌరవం లాంటి అంశాలు ప్రస్తుతం సమాజంలో విస్తృతంగా చర్చకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులు తమ వేదికలను ఉపయోగించి ఇలాంటి విషయాలపై మాట్లాడటం చాలా మందికి స్ఫూర్తినిస్తుంది. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్న స్టార్ హీరోలు ఇచ్చే సందేశాలు యువతపై ప్రభావం చూపుతాయని సామాజిక వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనను రాబట్టాయి. తన ఇద్దరు కొడుకులను మహిళలను గౌరవించేలా పెంచుతానని ఆయన చెప్పడం అభిమానులను ఆకట్టుకుంది. తారక్ మాటలు చాలా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అదే సమయంలో అనసూయ చేసిన స్పందన కూడా కొత్త చర్చకు దారి తీసింది. మొత్తానికి మహిళల గౌరవం గురించి ఒక ఎన్టీఆర్ చేసిన వ్యాఖ్యలు, వాటిపై అనసూయ చేసిన ప్రశంసలు కలిపి ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చకు కారణమయ్యాయి. సమాజంలో మహిళల పట్ల గౌరవం పెరగాలంటే కుటుంబం నుంచే ఆ విలువలు మొదలవ్వాలన్న సందేశం ఈ చర్చల ద్వారా మరోసారి ముందుకు వచ్చినట్టైంది.

# హీట్ పుట్టిస్తున్న ప్రభాస్ బ్యూటీ!



సీజన్ కి తగ్గట్టుగా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత క్రేజ్ దక్కించుకుంటున్నారు సెలబ్రిటీలు. ముఖ్యంగా అకౌంట్ ఉంటే చాలు తమ అందాలు ఆరబోస్తూ.. అటు దర్శక నిర్మాతల కంట్లో కూడా పడుతున్నారని చెప్పాలి. ఈ క్రమంలోనే ఎంతోమంది హీరోయిన్స్ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు . పైగా పబ్లిక్ ఈవెంట్లలో, సినిమా ఫంక్షన్లలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మలు. అందుకు సంబంధించిన ఫోటోలను తాజాగా తమ ఇన్స్టాగ్రామ్ ఖాతాల ద్వారా షేర్ చేస్తూ అభిమానులకు మంచి అందాల ట్రీట్ ఇస్తున్నారని చెప్పాలి. ఇదిలా ఉండగా తాజాగా ప్రభాస్ బ్యూటీగా పేరు దక్కించుకున్న రిద్ధి కుమార్.. ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో మరింత వైరల్ గా మారుతున్నాయి. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ లెహంగా ధరించిన ఈమె.. ముత్యాలతో అద్భుతంగా రూపొందించిన ఈ డ్రెస్. తన మేనిఛాయతో అందాలు ఒలకబోస్తూ ప్రేక్షకులను మరింత మెస్మరైజ్ చేస్తోంది. ముఖ్యంగా నెక్ ను గ్రీన్ కలర్ స్టోన్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికైతే రిద్ధి కుమార్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. తన అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ సమ్మర్ వేళ మరింత హీట్ పుట్టిస్తుంది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఒక ఈవెంట్ కి హాజరైన ఈమె. అక్కడ వివిధ రంగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అవార్డులు అందుకున్న మహిళలను కలిసినందుకు తాను ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను అంటూ క్యాప్షన్ గా రాసుకొచ్చింది. ఇక ప్రస్తుతం రిద్ధి కుమార్ షేర్ చేసిన ఈ ఫోటోలు, ఇచ్చిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మహారాష్ట్రలోని షిర్డి సమీపంలో ఉన్న కోపర్గావ్ ప్రాంతంలో ఒక సైనిక కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి భారత సైన్యంలో అధికారి కాగా, ఈమె పూణేలోని ఫెర్గ్యూసన్ కళాశాల నుండి తత్వశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ అందుకుంది. సినిమాలోకి రాకముందు మోడల్ గా పనిచేసిన ఈమె.. పలు ఫ్యాషన్ షోలు , ప్రాంతీయ అందాల పోటీల్లో పాల్గొనింది. 2018లో రాజ్ తరుణ్ సరసన లవర్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత విరాజ్ అశ్విని సరసన అనగనగా ఓ ప్రేమ కథలో కనిపించింది. ఇకపోతే ప్రసిద్ధ క్యాడ్బరీ డైరీ మిల్క్ యాడ్ లో కూడా కనిపించిన రిద్ధి ఇటీవల ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ది రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా నటించి ఆకట్టుకుంది. ఇందులో రిద్ధి తో పాటు నిధి అగర్వాల్ , మాళవిక మోహనన్ కూడా నటించిన విషయం తెలిసిందే. అటు టెలివిజన్ సిరీస్ లలో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది రిద్ధి కుమార్.



Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.